Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్


**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...



సంపుటి : 01 సంచిక : 200 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 14-08-2025 పేజీలు :12 వెల :2/-


## రాష్ట్రమంతా రెడ్ అలర్ట్

**హైదరాబాద్ :** బంగాళాఖాతం లో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జి ల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హైదరాబాద్ వాతావరణ శాఖ రాష్ట్రమంతా రెడ్ అలర్ట్ జారీ చేసింది. సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూ పాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణశాఖ డైరెక్టర్ నాగరత్న తెలిపారు.హైదరాబాద్,హన ుమకొండ,ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురంభీం, ఆసిఫాబాద్,మహబూబాబా ద్, మంచిర్యాల, న ల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు.



- బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక
- వివిధ విభాగాల అధికారులకు సెలవులు రద్దు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సర్కార్ ఆదేశాలు
- ములుగు, నల్గొండ జిల్లాలో విస్తారంగా వర్షాలు

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అ తి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు.రాష్ట్రమంతటా గురువారం కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వివరించారు.పశ్చిమ-మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడిన అల్పపీడనం శుక్రవారం నాటికి మరింత బలపడే అవకాశం ఉందని అధికారులు ప్రకటించారు. వాతావరణ శాఖ భారీ వర్షాల నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఆయా శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. అన్ని విభాగాల్లో పనిచేసే అధికారులకు సెలవురు రద్దు చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులల్లో ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో పై సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలో కాలువలు, చెరువుల, వాగులు, ఇతర ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు నిఘా ఉండాలని అధికారులకు సూచించారు. పాలనా పరమైన అనుమతుల కోసం వేచి చూడకుండా వేగంగా పనిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లతో అన్ని శాఖలత అధికారులు

మిగితా 2లో



## భట్టికి కెటిఆర్

- దమ్ముంటే ఆరు గ్యారంటీలపై ఏ గ్రామానికైనావెళ్లి చెప్పండి కాంగ్రెస్ మోసాన్ని భరించలేకనేతలను తన్నితరుముతూరు లేకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- డిప్యూటీసిఎం ప్రకటనపై బిఆర్ఎస్ అగ్రనేత కెటిఆర్ ధ్వజం
- కొత్వాల్‌గూడ ఎకో పార్కు పనులు నిలిచిపోవడానికి ప్రభుత్వమే కారణమని ఆక్షేపణ

హైదరాబాద్ : దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ద మ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒ క గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాం గ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కెటిఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆ యన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదై నా ఒక గ్రామానికి వెళ్లి ఆరు గ్యారంటీలు అమ లు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శా శ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు.గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు

## పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల రగడ.. వైసీపీపై ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన టీడీపీ



- ఒంటిమిట్ట, పులివెందుల ఉపఎన్నికలపై తీవ్ర దుమారం
- వైసీపీ నేతలు పోలీసులను బెదిరించారని టీడీపీ ఆరోపణ
- రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేసిన టీడీపీ బృందం దౌర్జన్యానికి పాల్పడ్డ వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- జగన్ పాలనపై టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమ తీవ్ర విమర్శలు
- మూడు దశాబ్దాల తర్వాత స్వేచ్ఛగా ఓటేశారన్న దేవినేని ఉమ

2

## నా ప్రాణాలకు ముప్పు ఉంది

- సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి నాకు ముప్పు ఉండొచ్చు: రాహుల్ గాంధీ
- ముప్పు పొంచి ఉండవచ్చని పుణే కోర్టుకు తెలిపిన రాహుల్ గాంధీ



రాహుల్ గాంధీ ఆరోపణలను కొట్టి పారేసిన పిటిషనర్ సాత్యకి వీర సావర్కర్, నాథూరాం గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండవచ్చని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సావర్కర్‌ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై పరువునష్టం కేసు నమోదైన విషయం విదితమే.ఈ నేపథ్యంలో ఆయన తనకు ముప్పు పొంచి ఉ ండవచ్చని పుణే కోర్టుకు తెలిపారు. తనకు అవసరమైన భద్రత కల్పించడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు.
2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువు నష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణేలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ దరఖాస్తును సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారని, కాబట్టి ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే

## 79వ స్వాతంత్ర్య దినోత్సవం: జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రేపు జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- ఎల్లుండి ఎర్రకోట నుంచి ప్రసంగించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- దేశ రాజధాని ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- పలు కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు
- ఉదయం 4 గంటల నుంచే మెట్రో ప్రత్యేక సర్వీసులు
- సాయుధ బలగాల బ్యాండ్ ప్రదర్శనలతో దేశభక్తి వాతావరణం



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం (ఆగస్టు 14) జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. సాయంత్రం 7 గంటలకు ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి, దూరదర్శన్ జాతీయ

మిగతా 2లో

## కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలి:హరీష్



కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బుధవారం లేఖ రాశారు. రిజర్వాయర్ల లో నీటిని సకాలం లో నింపక పోవడం వల్ల పంటల సాగు ముందుకు పోక రైతు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాలోని రిజర్వాయర్లు మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్ లను నింపి సుమారు 5లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకెజ్-6 వద్ద గల మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వానాకాలం పంట సీజన్

మిగతా 2లో

## సీఎం రేవంత్‌రెడ్డికి షాక్..!

### ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు స్టే..!



**న్యూఢిల్లీ:** ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు బుధవారం కీలక తీర్పును వెలువరించింది. కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు..

మిగతా 2లో

# రాష్ట్రమంతా రెడ్ అలర్ట్

సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాల్లోని పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవును ప్రకటించింది.

ములుగు జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసింది. ములుగు జిల్లాకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరికలు జారీన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర్ ముందస్తుగా అప్రమత్తత చర్యలు చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి పొలాలు నీట మునిగాయి. మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లో అత్యధికంగా 23 సెం.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలోని తాండూరులోని రైల్వే అండర్ వంతెన నీట మునిగింది. ముందస్తు జాగ్రత్తగా రైల్వే గేటును అధికారులు మూసివేశారు. భీమిని మండలం పెద్దపేట, రాజారం మధ్య వాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచాయి. చిన్న తిమ్మాపూర్ వద్ద ఎర్రవాగు ఉప్పొంగింది. మరోవైపు నల్లవాగు ఉప్పొంగడంతో పంట పొలాలు నీట మునిగాయి.

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వర్షం దంచికొడుతోంది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తిర్యాని మండలం మాణిక్యపూర్ వాగు ఉధృతికి రాకపోకలు నిలిచాయి. ఆసిఫాబాద్‌లోని సందీప్‌నగర్‌లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్‌లో కురిసిన భారీ వర్షాల వరద ముంపు నుంచి కాలనీవాసులు తేరుకుంటున్నారు. మైసయ్యనగర్, డీకేనగర్, ఎన్టీఆర్ నగర్, శివనగర్ కాలనీల్లో వరద కాస్త తగ్గుముఖం పట్టింది. వరద తగ్గడంతో పునరావాస కేంద్రాల నుంచి కాలనీ వాసులు ఇంటికి చేరుకుంటున్నారు. సూర్యాపేట జిల్లా ఎటు చూసినా జలసంద్రంగా మారింది. అలాగే మంచిర్యాల జిల్లాలో సుద్దాల వాగు పొంగిపొర్లుతోంది.

నిండు కుండలా మారిన నాగార్జున సాగర్

గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నాగార్జున సాగర్ జలశాయం నిండుకుండలా మారింది. ప్రాజెక్టులో 24 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 1,74,533 క్యూసెక్కులుగా ఉంటే ఔట్‌ఫ్లో 2,33,041 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.30గా ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా నీటినిల్వ 309.95 టీఎంసీలకు చేరింది.

శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద స్థిరంగా ఉంది. దీంతో బుధవారం రాత్రి ఏడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2,10,286 క్యూసెక్కులు ఉండగా శ్రీశైలం నుంచి ఔట్‌ఫ్లో 2,09,533 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టులకు పోటెత్తుతున్న వరద

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 16,027 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 551 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి సామర్థ్య 20.17 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి సామర్థ్యం 13.71 టీఎంసీలకు చేరింది. నిర్మల్ జిల్లా కడెం జలాశయానికి వరద నీరు చేరుతోంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 695.300 అడుగులకు చేరింది. ఇన్‌ఫ్లో 3242 క్యూసెక్కులుగా ఉంది. కడెం జలాశయం 2 గేట్ల ద్వారా దిగువకు 12,135 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టుకు వరద నీరు కొనసాగుతుంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4,638 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 633 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి సామర్థ్యం 22.145 టీఎంసీలకు చేరింది.

ప్రతికూల వాతావరణంతో శంషాబాద్ విమానాశ్రయంలో పలు విమానాలను దారి మళ్లించారు. మొత్తం 9 విమానాలను అధికారులు దారి మళ్లించారు. విజయవాడ, బెంగళూరు, తిరుపతికి దారి మళ్లించిన అధికారులు, హైదరాబాద్ నుంచి బయల్దేరాల్సిన 3 విమానాలను తాత్కాలికంగా రద్దు చేశారు.

జిల్లాల వారీగా వర్షపాతం నమోదు ఇలా

మంచిర్యాల 23.3 సెం.మీ, కుమురంభీం 23.3 సెం.మీ, ఆదిలాబాద్ 23.3 సెం.మీ, కన్నెపల్లి(మంచిర్యాల) 23.3 సెం.మీ, భీమిని (మంచిర్యాల) 22.6 సెం.మీ, రెబ్బెన(కుమురంభీ) 22 సెం.మీ, తాండూరు (మంచిర్యాల) 18.2 సెం.మీ, చిట్యాల(భూపాలపల్లి) 18 సెం.మీ, మంగపేట(ములుగు)16.4 సెం.మీ, నెన్నెల(మంచిర్యాల) 14.6 సెం.మీ, గిన్నెదారి(కుమురంభీం) 14.6 సెం.మీ , జంబుగ(కుమురంభీం) 13.8 సెం.మీ , జంకాపుర్(మంచిర్యాల)13.7 సెం.మీ , రేగొండ(భూపాలపల్లి) 13.3 సెం.మీ, కుంచవల్లి(కుమురంభీం) 12.7 సెం.మీ, బెల్లంపల్లి(మంచిర్యాల) 12.6 సెం.మీ, పెద్దకోడూరు(సిద్దిపేట) 12 సెం.మీ వర్షపాతం నమోదైంది

అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ఏపి ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. కలెక్టర్లు ప్రభుత్వ శాఖ అధికారులతో హోం మంత్రి వంగలపూడి అనిత విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

పెళ్లి కొడుకును భుజాలపై ఎత్తుకొని కల్వర్టు దాటించిన బంధువులు

మన తెలంగాణ/గన్నేరువరం: కరీంనగర్ జిల్లా, గన్నేరువరం మండల కేంద్రంలోని గన్నేరువరం ఊర చెరువు మత్తడి పోసింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా చెరువు నిండుకుండలా మారి అలుగు పారుతోంది. దీంతో ఇరుపక్కల రాకపోకలు నిలిచిపోయాయి. మండల కేంద్రంలో బుధవారం ఓ పెళ్లి చేరుకోవాల్సిన పెళ్లికొడుకు వాహనం వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో చెరువు కట్టపై నిలిచిపోయింది. నాలుగు గంటల పాటు చెరువు కట్టపై వేచిచూసినా వరద ఉధృతి తగ్గలేదు. ఇక ముహూర్త సమయం దగ్గర పడుతుండడంతో బంధువులందరూ విధి లేని పరిస్థితిలో పెళ్లికొడుకును భుజాలపై మోసుకుంటూ అవతలి ఒడ్డుకు చేర్చి మరో వాహనంలో తీసుకెళ్లారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కల్వర్టు వల్ల ఇబ్బందులు పడుతున్నామని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## భట్టికి కెటిఆర్ సవాల్

చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ మోసాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టి రాజకీయాలు, ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని విమర్శించారు. ప్రభు త్వ అసమర్థత వల్లే కొత్వాల్ గూడ ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయని అన్నారు. రెండేళ్ల క్రితమే ఎకో పార్క్ మెజార్టీ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ పార్క్ ఇది అని కేటీఆర్ అన్నారు. ఇప్పటి వరకు పార్క్ పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. నగర ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అశక్తత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని దుయ్యబట్టారు. నిస్సహాయ ప్రభుత్వ హయాంలో నిస్సహాయ పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని హిమాయత్ సాగర్ పక్కన 85 ఎకరాల్లో ఈ పార్క్ ను హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ పార్క్ లో పక్షిశాలలను ఏర్పాటు చేసి దాదాపు 1,500 రకాల పక్షులను సేకరించి ఇక్కడి వాతావరణానికి అలవాటు చేస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ఒక రోజంతా అక్కడే గడిపేలా పలు అడ్వెంచరస్ గేమ్స్ ను కూడా రూపొందిస్తున్నారు. క్లైంబింగ్ వాల్, రోలర్ కోస్టర్, స్కై బ్రిడ్జ్, జాయింట్ స్వింగ్, హ్యూమన్ స్లింగ్ షాట్, జిప్ బైక్, 360 డిగ్రీల ఫ్లయింగ్ సైకిల్, రోప్ కోర్స్, బంగా ట్రంప్ లైన్ వంటివి ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

## తెలంగాణలో అతిభారీ వర్షాలు.. మూడు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్ : తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, పరిసర ప్రాంతాల్లో ఉపరిత ఆవర్తనం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల వరకు విస్తరించి.. దక్షిణ దిశగా వంగి ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం ఉందని.. 48గంటల్లో ఏపీ, దక్షిణ ఒడిశా మీదుగా కదిలే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ కే నాగరత్న తెలిపారు. తూర్పు-పశ్చిమ ద్రోణి ఈశాన్య ఆరేబియా సముద్రం వరకు కచ్‌ను ఆనుకొని, ఎగువ వాయువ్య బంగాళాఖాతం మీదుగా ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా, తెలంగాణ, ఉత్తర మహారాష్ట్ర, సౌత్ గుజరాత్




ప్రాంతాల మీదుగా అల్పపీడనానికి అనుబంధంగా ఆవర్తనం సముద్రమట్టానికి 3.1-5.8 కిలోమీటర్ల మధ్య దక్షిణం వైపు వంగి ఉందని చెప్పారు. ఈ క్రమంలో తెలంగాణలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశా లున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కొత్తగూడెం, జయశంకర్, కామారెడ్డి, మహబూ బాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, సూర్యాపేట జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదిలా బాద్, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జోగులాంబ గద్వాల, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 15 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ వివరించింది.

## కిస్మిస్‌లను అసలు రోజూ ఎన్ని తినాలి..?

### ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయి..?



మనకు తినేందుకు అనేక రకాల డ్రై ఫ్రూట్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కిస్మిస్‌లు కూడా ఒకటి. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా పిలుస్తారు. వీటిని మనం స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటాం. ఇవి ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను అందిస్తాయి. అయితే కిస్మిస్‌లను రోజూ నీటిలో నానబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. కానీ కిస్మిస్‌లను అసలు రోజుకు ఎన్ని తినాలి.. అనే సందేహం వస్తుంటుంది. ఇందుకు వారు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. కిస్మిస్‌లను పెద్దలు అయితే రోజుకు 50 గ్రాముల వరకు తినవచ్చు. నీటిలో నానబెట్టి తింటే పోషకాలు శరీరానికి సరిగ్గా లభిస్తాయి. పిల్లలకు అయితే 20 గ్రాముల మేర కిస్మిస్‌లను రోజూ నీటిలో నానబెట్టి తినిపించవచ్చు. దీంతో సులభంగా జీర్ణమవుతాయి.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**

కిస్మిస్‌లను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సాఫీగా జరుగుతాయి. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రాత్రి పూట కిస్మిస్‌లను నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే శరీరం చాలా వరకు పోషకాలను సులభంగా గ్రహిస్తుంది. అలాగే సులభంగా జీర్ణమవుతాయి కూడా. కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది.

ఇది రక్తపోటు నియంత్రించేందుకు సహాయం చేస్తుంది. వీటిల్లో పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**శక్తికి, ఉత్తేజానికి..**

కిస్మిస్‌లను రాత్రి పూట నీటిలో నానబెట్టి వాటిని ఉదయం తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. బద్ధకం పోతుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. ఎంత పనిచేసినా చురుగ్గానే ఉంటారు.

కిస్మిస్‌లలో పిండి పదార్థాలు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్ అనే సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందించి ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. కిస్మిస్‌లలో ఫినాల్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడం కారణంగా ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి.

కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**

కిస్మిస్‌లలో ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన అనేక పోషకాలు ఉంటాయి. క్యాల్షియం, మెగ్నిషియం, బోరాన్ అధికంగా ఉంటాయి. బోరాన్ వల్ల కిస్మిస్‌లలో ఉండే క్యాల్షియం, మెగ్నిషియంలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవం: జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

నెట్‌వర్క్‌లలో ప్రసారం చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో ఈ ప్రసంగం ఉంటుంది. అనంతరం దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లలో స్థానిక భాషల్లో ప్రసారం చేస్తారు. ఆకాశవాణి తమ ప్రాంతీయ నెట్‌వర్క్‌లపై రాత్రి 9:30 గంటలకు అనువాద ప్రసంగాలను ప్రసారం చేస్తుంది. శుక్రవారం (ఆగస్టు 15) ఉదయం, ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక ఎర్రకోట బురుజుల నుంచి సంప్రదాయబద్ధంగా జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఏటా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా జెండా వందనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇండియా గేట్, మండి హౌస్, మథురా రోడ్ వంటి కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పార్కింగ్ లేబుల్స్ లేని వాహనాలు ఈ మార్గాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు, వేడుకల్లో పాల్గొనే ప్రజలు, అతిథుల సౌలభ్యం కోసం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 15న అన్ని లైన్లలో ఉదయం 4 గంటల నుంచే మెట్రో సేవలు ప్రారంభమవుతాయని డీఎంఆర్సీ వెల్లడించింది. ఉదయం 4 గంటల నుంచి 6 గంటల వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక రైలు నడుస్తుందని, ఆ తర్వాత యథావిధిగా సాధారణ షెడ్యూల్ కొనసాగుతుందని తెలిపింది. వేడుకల్లో భాగంగా ప్రజల్లో దేశభక్తిని నింపేందుకు ఢిల్లీలోని పలు ప్రముఖ ప్రదేశాల్లో సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీస్ దళాలు (సీఏపీఎఫ్), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) బ్యాండ్లతో ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆరు గ్యారెంటీల అమలుపై లో రైతులు ఇటు వర్షాభావం, అటు ప్రాజెక్టుల్లో రిజర్వాయర్ లలో నీటిని సకాలం లో నింపక పోవడం ద్వారా పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్న విషయం తెలిసిందే.

## కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలి:హరీష్ రావు

ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన వచ్చే ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టడం కోసం సకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ లను ఆన్ చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగమైన శ్రీ పాద ఎల్లంపల్లి రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 20 టి.ఎం.సి లు, ప్రస్తుత సుమారు 14 టి.ఎం.సి ల నీటి లభ్యత ఉన్నది, కడెం నుండి దాదాపు 22,300 క్యూసెక్కుల వరద ఉందని, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు లో పూర్తి నీటి సామర్థ్యం 80 టి.ఎం.సీ లు, ప్రస్తుతం సుమారు 45 టి.ఎం.సీల నీటి లభ్యత ఉన్నదన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గోదావరిలో ఇన్ ఫ్లోస్ పెరిగిన విషయం మీకు తెలిసిందే దీనిని దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ప్యాకెజ్ -6 వద్ద గల నంది పంప్ హౌస్ లోని మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ ప్రారంభించి తద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మిడ్ మానేరు, అన్నపూర్ణ (అంతగిరి), రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ తదితర రిజర్వాయర్ లను నింపాలని డిమాండ్ చేశారు.ఆయా రిజర్వాయర్ల పరిధిలోని చెరువులను, చెక్ డ్యామ్ లను అన్నింటిని నింపి సుమారు 5లక్షల ఎకరాల కు నీరందించేలా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నీటి పంపింగ్ చేపట్టాలని రైతుల పక్షాన కోరారు. లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టి.ఎం.సి లు, ప్రస్తుత నీటి లభ్యత 7టి.ఎం.సి లు ఉన్నాయని, మిడ్ మానేరు నుండి లోయర్ మానేరు కు నీటిని నింపి ఎస్ఆర్ఎస్పి స్టేజ్ -2 లోని అవసరమయ్యే ఆయకట్టుకు ఖరీఫ్ మరియు రబీ పంటకు నీరు అందించి రైతులను అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత యాసంగి పంట లో కాళేశ్వరం ప్రాజెక్టు లోని రిజర్వాయర్ల పై ఆయకట్టు పరిధిలో 5లక్షల ఎకరాలు సాగు అయిన విషయం గుర్తించి ఈ వానాకాలం పంటకి, వచ్చే యాసంగి పంటకు కూడ సాగు నీరు అందించేల కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్ నింపి తద్వారా వాటి అనుసంధానంగా నిర్మించిన కాలువలు, చెరువులు, చెక్ డ్యామ్‌లన్నింటిని నింపి రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించి రైతు సాగు ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా నీటి పంపింగ్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి షాక్..!

ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది.

## ఆరు రోజుల్లో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు : ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు.రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు.

## నా ప్రాణాలకు ముప్పు ఉంది

సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేమని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ అవసరమని పేర్కొన్నారు. విచారణ ఆలస్యం కావడం వల్లే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్ దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటువంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు.వినాయక్ దామోదర్ సావర్కర్ పై తాను చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో ఫిర్యాదీ దారు నుంచి తనకు ప్రాణహాని ఉందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం నాడు పుణే కోర్టుకు తెలిపారు. లోక్ సభలో ప్రతిపక్షనేత కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో ఈ మధ్య తాను లేవనెత్తి న రాజకీయ సమస్యలు, సావర్కర్ పై గతంలో చేసిన వ్యాఖ్యల కారణంగా తన భద్రతపై భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఫిర్యాదీదారు మహాత్మాగాంధీ హత్య కేసులో శిక్షపడిన నాథూరామ్ గాడ్సే బంధువు అని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదీదారుకు గతంలో హింస, రాజ్యాంగ వ్యతిరేక ధోరణితో కూడిన చరిత్ర ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాహుల్ గాంధీ భద్రతకు సంబంధించి కొన్ని ముఖ్యమైన వాస్తవాలు, భయాలను గుర్తించాలని కోరుతూ రాహుల్ గాంధీ తరుపు న్యాయవాది కోర్టులో దరఖాస్తు దాఖలు చేశారు.ఇది కేవలం ఫార్మాలిటీ కోసం చేస్తున్నది కాదని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని దృష్టిలో ఉంటుకుని , రాహుల్ గాంధీకి పారదర్శకతతో కూడిన రక్షణ, దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా ఈ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు రాహుల్ గాంధీ తరుపు న్యాయవాది మిలింద్ పవా ర్ పేర్కొన్నారు. ఫిర్యాది దారు సత్యకి సావర్కర్ ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుంచి ప్రయోజనం పొందేందుకు తన తాతగారి అనుచరులు ప్రస్తుతం అధికారంలో ఉన్నారనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ కోర్టును ప్రభావితం చేసేందుకు

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది



సత్యమేవ జయతే/హత్నూర:సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ దేవేందర్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ దగ్గర సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును లబ్ధిదారులకు అందేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామానికి చెందిన సారా సత్య గౌడ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైనటువంటి 12 వేల రూపాయల ఎల్ఓసిని అందజేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, గౌస్, సత్యనారాయణ, చెన నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## తరాలు మారినా మారని బతుకులు.. భారీ వర్షాలతో వరదలు.. గర్భిణికి అవస్థలు




సత్యమేవ జయతే – మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలవల్ల నర్సాపూర్ చెక్ పోస్ట్ వద్ద ఉన్న కల్వర్ట్ పైనుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్డిగూడెంలో తొమ్మిది నెలల గర్భిణి యమునకు పురిటి నొప్పులు వచ్చాయి. ఆమెను వాగు దాటించేందుకు కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

గర్భిణికి పురిటి నొప్పుల విషయం తెలుసుకున్న తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్.. పోలీస్ సిబ్బందిని, ఈతగాళ్లను ఘటనాస్థలికి పంపారు. వారు తాళ్ల సాయంతో గర్భిణిని వాగు దాటించి అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఈ పరిస్థితికి కారణం సింగరేణి సంస్థనే అని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. వాగుకు అడ్డంగా మట్టి పొయ్యడంవల్ల దాదాపు 6 మీటర్ల ఎత్తున ఉన్న బ్రిడ్జి పూర్తిగా మట్టితో నిండిపోయిందని, దాంతో వరద నీరు బ్రిడ్జి మీది నుంచి పోతోందని, అందుకే గర్భిణి అవస్థలు పడాల్సి వచ్చిందని విమర్శిస్తున్నారు.

ఆదివాసీ గూడేలపై సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన అద్దంపడుతోందని ఆదివాసీలు మండిపడుతున్నారు. ఏ ఒక్క ప్రాణం పోయినా దానికి బెల్లంపల్లి ఏరియా ఉన్నతాధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని గొండ్వానా పంచాయతీ, రాయ్ సెంటర్ నర్సాపూర్ సభ్యుడు మడావి అమృతరావు డిమాండ్ చేశారు. ఆదివాసీల భూములు కావాలి కానీ, ఆదివాసీల కష్టాలు, అభివృద్ధి మీకు పట్టదా..? అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే హైలెవల్ వంతెన నిర్మాణాన్ని చేపట్టకపోతే నూతనంగా ఏర్పాటుచేసే అబ్బాపూర్ ఓసీని అడ్డుకుంటామని హెచ్చరించారు. కాగా గర్భిణి యమున బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల ఎత్తిపోతల ప్రక్రియ ప్రారంభం



సత్యమేవ జయతే – ధర్మారం ధర్మారం : కాళేశ్వరం అనుబంధ లింక్–2 పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి బుధవారం ఉదయం నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తోడు మంగళవారం సాయంత్రం కడెం ప్రాజెక్టు నుంచి 10,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 13.8016 టీఎంసీల సామర్థ్యానికి చేరింది. ఈ క్రమంలో మరింత నీటి ప్రవాహం ప్రాజెక్టులోకి చేరనున్న నేపథ్యంలో ముందస్తుగా అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోవాలని నిర్ణయించారు.

దీంతో నీటిపారుదల శాఖ అధికారులు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలోని నంది పంప్ హౌస్‌లో ఉదయం 6:30 గంటల సమయంలో 2 మోటార్లను, ఆ తరువాత అరగంట వ్యవధిలో 3వ మోటార్‌ను ఆన్ చేశారు. దీంతో 9,450 క్యూసెక్కుల చొప్పున నీరు డెలివరీ సిస్టర్న్‌ల ద్వారా గోదావరి జలాలు ఎగిసిపడుతూ నంది రిజర్వాయర్‌లోకి పంపింగ్ అవుతూ అక్కడి నుంచి కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్‌కు నంది రిజర్వాయర్ నుంచి జంట సొరంగాల ద్వారా నీరు సరఫరా అవుతుంది. అక్కడి పంప్ హౌస్‌లో 3 మోటార్లను ఆన్ చేసి అదే పరిమాణంలో మిడ్ మానేరులోకి నీటి సరఫరా అవుతున్నట్లు ఆ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. కాగా వర్షాకాలం మొదలైనప్పటి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరుకు నంది పంపు హౌస్ ద్వారా ప్రక్రియ మొదలు కావడం ఇదే మొదటిసారి.

### అంతరిక్ష విజ్ఞానంతోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యం

**ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి**

**సత్య మేవ జయతే నారాయణ ఖేడ్**

ప్రపంచ విజ్ఞాన అభివృద్ధిలో భారతీయ శాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయమని దానిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ లో తమవంతు పాత్రను పోషించాలని తిరువనంతపురం ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి అన్నారు . బుధవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్లో ఏర్పాటుచేసిన అంతరిక్ష పరిశోధన విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై మన ప్రాంతానికి చెందిన మార్డి నివాసి ఎన్నం హర్షవర్ధన్ రెడ్డి కేరళలోని తిరువనంతపురం ఇస్రో కేంద్రంలో పని చేస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు . మానవ జీవితంలో సైన్స్ అనేది ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని దానిని ఎంతగా అభివృద్ధి పరుస్తే అంత సమాజం ఉన్నతంగా జీవిస్తుంది అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు అనేక రకాలైనటువంటి ఆవిష్కరణలో చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు తగిన స్థలాలు సూచనలిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అశోక్ గౌడ్ . ఉపాధ్యాయులు రాజశేఖర్ వెంకట్రావు రాజయ్య చంద్రశేఖర్లక్ష్మణరావు ధన్సింగ్ తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మంజీర పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలి

## తహశీల్దార్ ఫర్విన్ షేక్

సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని మంజీర పరివాహక ప్రాంత రైతులు గొర్రెల కాపరులు భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఫర్విన్ షేక్ బుధవారం అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టు ఎక్కువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రాజెక్టులోకి 5000 క్యూసెక్కుల వరద నీరు వస్తుందని అందుకు సింగూరు ప్రాజెక్టు నుండి దిగువ ప్రాంతానికి నీరు విడుదల చేస్తున్నందున మంజీర పరివాహక ప్రాంత రైతులు గొర్ల పశుల కాపరులు చేపల వేటకు వెళ్లే వాళ్లు నది పరివాహక ప్రాంతానికి వెళ్లరాదని గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆమె సూచించారు.



# నీలి విప్లవంపై నిర్లక్ష్యం

**- చేప పిల్లల పంపిణీకి సర్కారు మంగళం!**

**- అదను దాటుతున్నా మొదలుకాని ప్రక్రియ**

**- ఆందోళనలో మత్స్యకారులు**

**- ఐదు వేల కుటుంబాలపై ప్రభావం**

**- బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు లేకుండా ఆదాయం**



సత్యమేవ జయతే – కుమ్రం భీం ఆసిఫాబాద్కుమ్రం భీం ఆసిఫాబాద్ : మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ సర్కారు తీసుకొచ్చిన 'నీలి విప్లవం'పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. జలాశయాల్లో చేప పిల్లలు వేయాల్సిన సమయం దాటిపోతున్నా ఆ ఊసే ఎత్తకపోవడం అయోమయానికి గురి చేస్తున్నది. ప్రతిష్టాత్మక పథకానికి మంగళం పాడినట్లే స్పష్టమవుతుండగా, చేపలు పట్టే కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి దాపురిస్తున్నది.

– బీఆర్ఎస్ సర్కారులో చేప పిల్లల పెంపకం

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 60 మత్స్య సహకార సంఘాలకుగాను 2750 మంది సభ్యులు ఉన్నారు. కుమ్రం భీం ప్రాజెక్టులో చేపలు పట్టేందుకు మరో 350 మంది లైసెన్స్‌లు కలిగిన వారు ఉన్నారు. ప్రత్యక్షంగా.. పరోక్షంగా దాదాపు 5 వేల కుంటుంబాలు చేపల వేటే జీవనాధారంగా జీవిస్తున్నాయి.

బీఆర్ఎస్ పాలనలో ఏటా జిల్లాలోని 254 చిన్న, పెద్ద చెరువులు, నాలుగు రిజర్వాయర్లలో కోటీ 38 లక్షల చేప పిల్లలను వదులుతూ వచ్చారు. ఎనిమిదేళ్లపాటు జలాశయాల్లో ఉచితంగా చేప పిల్లల పెంపకం చేపట్టగా, ఏటా ప్రతి మత్స్యకారుని కుటుంబానికి రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు ఆదాయం సమకూరింది. ఎలాంటి పెట్టుబడి లేకుండా ప్రతి కుటుంబానికి ఆదాయం సమకూరుతూ వచ్చింది.

– కాంగ్రెస్ ప్రభుత్వంలో మంగళం

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేప పిల్లల పంపిణీలో జాప్యం చేస్తున్నది. చేప పిల్లల పంపిణీకోసం మార్చిలో టెండర్లు నిర్వహించి.. ఆగస్టులో చేప పిల్లలను నీటి వనరుల్లో వేయాల్సి ఉంటుంది. చేప పిల్లల పంపిణీ కోసం మార్చిలో చేపట్టాల్సిన టెండర్లు ఇప్పటి వరకూ నిర్వహించలేదు. అసలు ఈ ఏడాది చేప పిల్లల పంపిణీ ఉంటుందో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల దాటిన తర్వాత చేప పిల్లలు వేసినా దిగుబడిపై ప్రభావం ఉంటుందని, సకాలంలో చేప పిల్లలు వేయకపోవడం వల్ల సరైన ఎదుగుదల లేక దిగుబడి బాగా తగ్గే అవకాశముంటుందని మత్స్యకారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని చేప పిల్లల పంపిణీ పథకాన్ని ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

## భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి: పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్

**ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్.**

**గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి.**

**బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు . అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు.**

**కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155**



జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారం జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు.

నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నదులు ,వాగులు ,చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జ్ ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని సూచించారు . అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు , గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు న్యాల్కల్ మండలం నారింజ వాగుకు వర్షానికి వచ్చే వరదను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నేటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు.

వాగు కు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 – 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భముగా జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి , తహసీల్దార్ దశరథ్ ,నీటి పారుదల శాఖ అధికారులు ,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు

## ఉదయం 10.45 గంటలకు కూడా తెరుచుకోని ప్రభుత్వ కార్యాలయాలు..!

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన ఉద్యోగులు సరైన సమయానికి ఆఫీసుకు రాకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఉదయం 10.45 గంటలకు కూడా ఏ ఒక్క ఉద్యోగి రాలేదు.. కార్యాలయాలు తెరుచుకోలేదు. ప్రతిరోజు ఇదే తంతు కొనసాగుతుండడంతో.. ముఖ్యమైన పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల పాటు నిరీక్షణ చేయాల్సి వస్తుంది.

వేములవాడలోని తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించే పైస్థాయి నుండి కింది స్థాయి వరకు ఏ ఒక్క ఉద్యోగి కూడా సమయానికి రావడం లేదు. వివిధ పనుల కోసం వచ్చి కళ్ళు కాయలు కాసే విధంగా ఎదురుచూస్తున్న ప్రజలకు మాత్రం సమాధానం చెప్పే నాథుడే లేరు. కళ్యాణ లక్ష్మి సంతకాల కోసం వారం రోజులుగా ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా.. ఏ ఒక్క అధికారి




తనకు కానరావడం లేదని బాధితులు వాపోతున్నారు. ప్రతి రోజు ఇలాగే జరుగుతుందని అక్కడికి వచ్చిన వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో పనిచేసే అధికారుల్లో చలనం వచ్చి సరైన సమయానికి ఆఫీసుకు చేరుకొని ప్రజల బాధలను పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాధితులు కోరుతున్నారు.

## విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి

### ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగగా

భారీ వర్షాలు మరియు భారీగా గాలులు వీస్తున్న ఈ సందర్భంగా విద్యుత్ శాఖ వారి ఈ క్రింది పలు సూచనల మేరకు ప్రజలందరూ అవగాహన కలిగి వుండాలని కోరడమైనది

1. వర్షాలు , గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదు

2. రైతులందరూ వారి విద్యుత్ మోటార్ల దగ్గర, స్టార్టర్ల దగ్గర జాగ్రత్తగా వుండవలసిందిగా కోరుతున్నాము.
3. వర్షం , గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద గాని కరెంటు స్థంబాలు దగ్గర గాని నిలబడి ఉండరాదు .%---

%4. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడిన చో ,స్తంభాలు విరిగి పడిన చో సంబంధిత లైన్ మెన్ కి , సంబంధిత సబ్ స్టేషన్ కి గాని వెంటనే తెలియ పరచవలెను

5 భారీవర్షాల కారణముగా ఏర్పడు ఎటువంటి విద్యుత్ సమస్యల పైన మీ దగ్గరలోని సబ్ స్టేషన్ కు తెలియపరచవలెను


ఇట్లు
సూపరింటెండెంట్ ఇంజనీయరు
విద్యుత్ శాఖ సంగారెడ్డి జిల్లా

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పైలెట్ గ్రామం నిమ్మనపల్లిని సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష..



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పైలెట్ గ్రామంగా ఎంచుకున్న పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలపై పేరు లేక పోవడంతో అసలు ఈ భవనాలు ఏంటివి అని అక్కడున్న అధికారులను పరిచయం చేసుకుని ఉపాధ్యాయులుగా తెలుసుకున్న వారిని పాఠశాల గదులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు.
అనంతరం గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధి దారులను బిల్లులు చెల్లింపు అవుతున్నాయా..? ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా..? అని అడిగి వివరాలు తెలుసుకుని గ్రామంలో మంజూరైన ఇండ్లను ఇల్లు నిర్మాణం చేసుకునే లబ్దిదారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో అందరు ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్, ప్రత్యేకాధికారి, మండల వ్యవసాయశాఖ అధికారి కాంతాల అలివేణి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్ రావు, డీఈఈ పరమాచారి, ఏఈ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి అట్ల రాజ్ కుమార్ యాదవ్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో యూరియా, డిఏపి కొరత,ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న అధికారులు సి ఎం ఎస్, పి ఏ సి స్ లలో ఎరువులు అందుబాటులో ఉంచాలి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వినతి పత్రం.. సిపిఎం జిల్లా కార్యదర్శి . ఆర్ మహిపాల్....



.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ... బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మదులపల్లి సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, బృందం కలిసి రైతులకు ఎరువులు యూరియా డిఏపి ఇతర ఎరువులు అందుబాటులో ఉంచాలనీ, యూరియా డిఏపి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే అనేకసార్లు వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ గారికి ఎరువుల కొరత ఉండకుండా చూడాలని ఫిర్యాదు చేసిన, ప్రభుత్వం చెప్పిన దాన్ని భేతాగారు చేస్తూ పిఏసిఎస్ మరియు సి ఎం ఎస్ ఆఫీసులలో యూరియా డిఏపి ఇతర ఎరువులు అందుబాటులో ఉంచకుండా బ్లాక్ మార్కెట్కు తరలిస్తు వ్యాపారవేత్తల దగ్గర డబ్బులకు కక్కృతి పడుతున్న ఎక్కువ ధరలకు అమ్ముతున్న అధికారులపై వ్యాపార వేత్తలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు అన్ని దుకాణాలలో షాపులలో విక్రయించాలని, ఎక్కువ రేటుకు అమ్ముతున్న బ్లాక్ మార్కెట్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం, సిపిఎం జిల్లా కమిటీ తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, సిపిఎం జిల్లా నాయకులు సుదర్శన్ నవీన్ కుమార్, లక్ష్మయ్య శ్రీనివాస్, ప్రవీణ్, లాలయ్య రవికుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు..

## శంకరంపేట దుండగులను కఠినంగా శిక్షించాలి



సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని నారాయణఖేడ్ బీఆర్ ఎస్వీ డివిజన్ నాయకులు చింటూ నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే గుండాల రాజ్యం రౌడీల రాజ్యం అని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా పాలన సాగించాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికలు ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు.

# గందరగోళంగా ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్..








విద్యాధికారి

### గందరగోళంగా ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్..

### ఆడంబరంగా ప్రారంభమై.. అంతలోనే నీరుగారి..

సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : ఉపాధ్యాయుల హాజరు నమోదు కోసం ఫేసియల్ రికగ్నిజేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని విద్యాశాఖ ఆగస్టు 1న ఆడంబరంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. పాఠశాల విద్యాశాఖలో డీఎస్ఈ-ఎఫ్ఆర్ఎస్ అనే యాప్ ఉండగా.. రెండేళ్లుగా విద్యార్థుల హాజరు ఎస్ఆర్ఎస్ విధానంలోనే మొబైల్ సాయంతో తీసుకుంటున్నారు. అయితే తాజాగా ఉపాద్యాయుల హాజరుపైనా విద్యాశాఖ దృష్టి సారించింది. విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు తాజాగా డిఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్లో స్టాఫ్ రిజిస్ట్రేషన్, స్టాఫ్ అంటెండెన్స్ పేరిట కొత్త మాడ్యూళ్లను పొందుపరిచింది. ఉపాధ్యాయులందరూ పాఠశాల విద్యాశాఖ రికగ్నిజేషన్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని ప్రారంభమైన రోజు నుండి మూడు రోజులు ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాల ఆవరణలోనే ఉపాధ్యాయుల హాజరును యాప్ ద్వారా నమోదు చేసుకున్నారు. అయితే ఇది మూడు రోజుల వరకే పరిమితమైంది. ప్రారంభమైన మొదటి మూడు రోజులు పాఠశాల ఆవరణ కాకుండా మరోచోట నుండి నమోదు చేసుకునే ప్రయత్నం చేస్తే హాజరు నమోదు కాలేదు. కేవలం పాఠశాల ఆవరణ నుండి మాత్రమే నమోదు జరిగింది. కానీ మూడు రోజుల తర్వాత నుండి పాఠశాల ఆవరణ కాకుండా ఎక్కడ నుండి చేసినా యాప్లో హాజరు నమోదు అవుతున్నది. ఉపాధ్యాయుల ఫేసియల్ రికగ్నిజేషన్ సిస్టం(ముఖ గుర్తింపు) హాజరు సమోదు కోసం రూపొందించిన పాఠశాల విద్యాశాఖ యాప్ గందరగోళంగా మారింది.

- జియో ట్యాగింగ్ చొరవ.. ఒక్క క్లిక్తో పాఠశాల సమాచారం..

బయోమెట్రిక్ విధానం నుండి డిజిటలైజేషన్, పర్యవేక్షణ వైపు వేసిన ముందడుగులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల సమచారం కేవలం ఒక్క క్లిక్తో పొందేందుకు జియో ట్యాగింగ్ చొరవను విద్యాశాఖ ప్రారంభించిన విషయం విదితమే. అన్ని పాఠశాలల పనితీరును క్రమబద్ధీకరించేందుకు విద్యాశాఖ దృష్టి సారించింది. జియో ట్యాగింగ్ ఆప్లికేషన్ను ఉపయోగించి సమాచారాన్ని సేకరించి ఏకీకృతం చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ వ్యవస్థ అమలులో ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల కార్యకలాపాలు, పనితీరును నిశితంగా పర్యవేక్షించడం ఈ శాఖ లక్ష్యం జియో ట్యాగింగ్ ఆధారంగానే ఆగస్టు 1 నుండి టీచర్ ఎస్ఆర్ఎస్ ను అమలు చేశారు. మొదటి మూడు రోజులు పాఠశాల ఆవరణ నుండి హాజరు నమోదు చేసుకునే విధంగా రూపొందించబడిన ఈ యాప్ ఆ తర్వాత ఎక్కడ నుండైనా నమోదు చేసుకునే విధంగా తయారుకావడం గందరగోళ పరిస్థితులకు దారి తీసింది.
ఉమ్మడి జిల్లాలో 2416 పాఠశాలలు, 13,189 మంది ఉపాధ్యాయులు%ొ
%ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2,416 ప్రభుత్వ పాఠశాలలుండగా.. ఇందులో 13,189 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. పెద్దపెల్లి జిల్లాలో 532 ప్రభుత్వ పాఠశాలల్లో 2633 మంది ఉపాధ్యాయులు, జగిత్యాల జిల్లాలో 765 పాఠశాలలో 4369 మంది ఉపాధ్యాయులు, కరీంనగర్ జిల్లాలో 631 పాఠశాలల్లో 3644 మంది ఉపాధ్యాయులు, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 488 పాఠశాలల్లో 2493 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా ఆగస్టు 1 నుండి ఫేసియల్ రికగ్నిజేషన్ సిస్టం యాప్ ద్వారా హాజరు నమోదు చేసుకుంటున్నారు..

- టీచర్ ఎస్ఆర్ఎస్ను రోజుకు నాలుగు సార్లు నమోదు చేసుకునేలా యాప్ను రూపొందించాలి..

టీచర్ ఎఫ్ఆర్ఎస్ను ప్రస్తుతం రోజుకు రెండు సార్లు నమోదు చేసుకునే విధంగా రూపొందించారు. అయితే రోజుకు రెండు సార్లు కాకుండా నాలుగుసార్లు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు చేసుకునే విధంగా అమలు చేస్తే బాగుంటుందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉదయం, సాయంత్రం కాకుండా మద్యాహ్న భోజన విరామ సమయంలో కూడా రెండు సార్లు మొత్తం నాలుగుసార్లుగా హాజరు నమోదు చేసుకునే విధంగా యాప్ను రూపొందించాలని విద్యావంతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజన విరామంలో పాఠశాల నుండి బయటకు వెళ్లి వ్యక్తిగత పనులు పూర్తిచేసుకొని సాయంత్రం 4 పాఠశాలకు చేరి యాప్లో హాజరు నమోదు చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

- పాఠశాల ఆవరణ మండే నమోదు చేసుకోవాలి : జిల్లా విద్యాధికారి

ప్రతీ పాఠశాలకు జియో ట్యాగింగ్ ఉంది. ఉపాధ్యాయుల హాజరు నమోదును పాఠశాల ఆవరణ నుండే యాప్ ద్వారా నమోదు చేసుకోవాలి. పాఠశాల ఆవరణ నుండే నమోదు చేసుకునేవిధంగా టీచర్ ఎఫ్ఆర్ఎస్ యాప్ రూపొందించబడింది. పాఠశాల ఆవరణ నుండి కాకుండా ఇతర చోట నుండి నమోదు చేసుకుంటే ఎంత దూరం నుండి నమోదు జరిగిందనేది తెలుస్తుంది. ప్రస్తుతం యాప్ టెస్టింగ్ జరుగుతున్నది యాప్ మరింత అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తాం. లోపాలుంటే పరీక్షించి సరిచేయడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి కే రాము పేర్కొన్నారు.

- పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ను నియమించాలి : టీఎస్పీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు


ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నాము. ఎఫ్ఆర్ఎస్ వల్ల సమాజంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకం ఏర్పడుతుంది. అలాగే దీనిద్వారా ఉపాధ్యాయులకు పాఠశాలలో ఆన్లైన్, బోధనేతర పనుల భారం అధికం కావడం వల్ల విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఆశించిన విధంగా అభ్యసన సామర్థ్యాలను చేరుకోలేక పోతున్నారు. కావున ప్రభుత్వం ప్రతీ పాఠశాలలో బోధనేతర పనులకు ఒక కంప్యూటర్ ఆపరేటర్ను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని టీఎస్పీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాన్య పవన్ కుమార్ డిమాండ్ చేశారు.

# మత్తు పదార్థాలకు యువత దూరం ఉండాలి.. కోటగిరి ఎస్సై సునీల్




సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోటగిరి ఎస్సై సునీల్ అన్నారు. సీపీ చైతన్య కుమార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలన పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల ద్వారా ఎన్నో అనార్థాలు జరుగుతున్నాయని, నేటి యువత మత్తు పదార్థులకు ఆకర్షితులవుతున్నారని అన్నారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల ఎన్నో జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో మాదకద్రవ్యాల వాడకం నిర్మూలించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని వాపోయారు. గంజాయి, మత్తు పదార్థాలు వాడకంపై సమాచారం ఉంటే 1908 నంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కైసర్ పాషా, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలేరుకు పోటెత్తిన వరద



పాలేరుకు పోటెత్తిన వరద
- అలుగుల వద్ద 24 గేట్ల నుంచి దిగువకు వెళ్తున్న నీరు
- పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
సత్యమేవ జయతే - పాలేరు
పాలేరు : ఎగువ వర్షాలతోపాటు స్థానికంగా కురిసిన వానతో పాలేరు జలాశయానికి వరద నీరు పోటెత్తింది. వరద ప్రవాహం సోమవారం అర్ధరాత్రి నుంచి పెరుగుతుండడంతో ఆటోమెటిక్ గేట్ల నుంచి నీటిని దిగువకు వదులుతున్నారు. పాలేరు పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు కాగా.. అంతకు మించి 24 అడుగులకుపైగా నీరు చేరింది. 2.588 టీఎంసీల నీటి సామర్థ్యం ఉండగా.. ప్రస్తుతం 2.5 టీఎంసీల వరకు చేరింది. మంగళవారం సాయంత్రం వరకు 13,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. అదే స్థాయిలో దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతో సాగర్ నుంచి విడుదలవుతున్న నీటి ప్రవాహాన్ని అధికారులు తగ్గించారు. కూసుమంచిలోని గంగదేవి చెరువు మత్తడి పోస్తుండడంతో కూసుమంచి-కిష్టాపురం రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ట్రాక్టర్లు అడ్డుగా పెట్టి వాహనాలను నిలిపివేశారు. కూసుమంచి-తురకగూడెం మధ్య వాగు, నర్సింహులగూడెం-కొత్తూరు మధ్య వాగు, కిష్టాపురం-వెంకట్రాంపురం మధ్య వాగుల్లోకి వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయారు. చౌటపల్లి, జీళ్లచెరువు, ఈశ్వరమాధారం, శనగకుంట చెరువులు అలుగు పోస్తున్నాయి.

- ఎలాంటి ఇబ్బంది లేదు..: ఎస్ఈ

పాలేరుకు రెండు మూడు రోజుల నుంచి వరద ప్రవాహ పెరుగుతుండడంతో సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళంపుడి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం పాలేరు స్పెషల్ ఆఫీసర్ రమేశ్, ఏసీపీ తిరుపతిరెడ్డి, ఈఈ అనన్య, సీఈ సంజీవ్, డీఈ రత్నకుమారి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రామచందర్రావు, ఏవో వాణి, ఎస్సై నాగరాజులతో కలిసి పాలేరు జలాశయాన్ని ఆయన సందర్శించారు. వరద క్రమంగా పెరిగినా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, రంగుల బ్రిడ్జి వద్ద నుంచి నీటిని మళ్లించామని పేర్కొన్నారు. పాలేరు అలుగుల వద్దకు ఎవరూ వెళ్లకుండా తగిన భద్రత ఏర్పాటు చేసినట్లు వివరించారు.

- రెండు మండలాల్లో భారీ వర్షం

తిరుమలాయపాలెం, మధిరలో మత్తడిపోస్తున్న చెరువులు, కుంటలు
తిరుమలాయపాలెం/మధిర : జిల్లాలోని రెండు మండలాల్లో సోమవారం అర్ధరాత్రి, మంగళవారం భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు, కుంటలు పూర్తిగా నిండి అలుగు పారుతున్నాయి. తిరుమలాయపాలెం మండలం బీరోలు, బచ్చోడు, సుబ్లేడు, మేడిదపల్లి, హస్నాబాద్ రాజారం తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మేడిదపల్లి-సుబ్లేడు మధ్య వాగు పొంగిపొర్లుతుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బందంపల్లి-బచ్చోడు మధ్య చెరువు అలుగు పోస్తుండడంతో రవాణా వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. బోనకల్లు, మధిర, చింతకాని మండలాల్లో సోమవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లోని వాగులు పెద్ద ఎత్తున పొంగి పొర్లడంతో ఆ నీరంతా చెరువులు, మున్నేరుకు చేరుకుంటుంది. చింతకాని మండలం నాగులవంచ-పాతర్లపాడు గ్రామాల మధ్య రాళ్ల వాగు పొంగిపొర్లడంతో రోడ్డుపైకి వరద నీరు చేరింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## కారేపల్లి మండలానికి ఆర్మీ జవాన్ అనిల్ భౌతికకాయం




సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : కశ్మీర్ లోయలో ఇటీవల ఆర్మీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండలం సూర్య తండాకు చెందిన సైనికుడు బానోతు అనిల్ మృతి చెందారు. ఆర్మీ అధికారుల బృందం బుధవారం అనిల్ భౌతికకాయా కారేపల్లి మండలంలోని అతని స్వగ్రామమైన సూర్య తండాకు తీసుకువచ్చారు.

కామేపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అనిల్ భౌతికకాయానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కారేపల్లి క్రాస్ రోడ్ నుంచి భారీగా తరలివచ్చిన జనంతో అనిల్ భౌతికకాయాన్ని ర్యాలీగా సూర్యతండాకు తీసుకువెళ్లారు. కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు, అభిమానుల సందర్శనార్థం ఉంచారు. ఆ తర్వాత అనిల్ భౌతికకాయాకి ఇండియన్ ఆర్మీ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## 'మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి'




సత్యమేవ జయతే – కొత్తగూడెం కొత్తగూడెం : ప్రధాని మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్పొరేట్స్ భారత వ్యవసాయాన్ని విడిచి పెట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా సంఘం నాయకులు చుంచుపల్లి మండలం నుండి లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు వరకు మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అమెరికా భారీగా సుంకాలు విధిస్తున్నా ప్రధాని మోదీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు దుయ్యబట్టారు. మరోవైపు బ్రిటన్‌తో భారతదేశం ఆహార ప్రాసెసింగ్‌లో ఎఫ్ డీ ఈ ని కూడా పెంచిందని, ఇది రైతుల ఆదాయాలను, చిన్న వ్యవసాయ వ్యాపారాలను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

జన్యుమార్పిడి పంటల (ఆహార ధాన్యాలు, సోయా, మొక్కజొన్న, పత్తి) భారీ దిగుమతులను ప్రోత్సహించడానికి, భారత ఆర్థిక వ్యవస్థలోకి బహుళజాతి సంస్థల నియంత్రణ లేని ప్రవేశాన్ని ప్రోత్సహించడానికి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయని, ఈ చర్యను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరల చట్టం చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. సమగ్ర రుణ మాఫీ, మైక్రో ఫైనాన్స్ కంపెనీల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతు, వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు వడ్డీ లేని రుణాలు అందించడానికి, గ్రామాల్లో ఉత్పత్తిదారుల సహకార సంఘాలను స్థాపించడానికి, సంవత్సరానికి 4 శాతం వడ్డీతో ఎంఎఫ్ఐ రుణాలను నియంత్రించడానికి చట్టం తీసుకురావాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల నాయకులు జలీల్, ముత్యాల విశ్వనాథం, కంచర్ల జమలయ్య, అన్నవరపు సత్యనారాయణ, భూక్య రమేశ్, ముద్ద భిక్షం, షేక్ యాకుబ్ షావలి, కొక్కు సారంగపాని, భూక్య హర్జ, కందగట్ల సురేందర్, ఉప్పరబోయిన రామ్మూర్తి, కాలం నాగభూషణం, చంద్ర నరేందర్ నరాటి ప్రసాద్, గెద్దాడి నగేశ్, వీర్ల రమేశ్, గోగ్గల సుధీర్, బుర్ర వెంకన్న, నూప భాస్కర్, ఏదులాపురం గోపాలరావు, నెమళ్ల సంజీవ్, జాటోత్ మంగీలాల్, నెమలి రాంబాబు, ఇట్టి వెంకట్రావు, మేడుదుల రాజశేఖర్, లక్ష్మీపతి, బాలు, బచ్చలకొర శీను, గండమల్ల భాస్కర్, జే.వెంకటేశ్వర్లు, శంకర్ కమల్, గౌస్ జానీ పాల్గొన్నారు.

## జూలూరుపాడులో మోదీ, ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ప్రధాని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అలాగే భారత్ అమెరికా 50 శాతం సుంకాలు విధించడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలను బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యుడు గుండెపిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ట్రంప్ తో చెలిమి కొనసాగిస్తున్న మోదీ దేశాన్ని ట్రంప్ కాళ్ల కింద పెట్టి 140 కోట్ల భారత ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతున్నట్లు దుయ్యబట్టారు.

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తానని హామీ ఇచ్చిన మోదీ వాటిని రద్దు చేయలేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులకు మద్దతు ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి 50 కోట్ల భారత కార్మిక వర్గాన్ని దెబ్బతీసిందన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో సీపీఎం మండల కార్యదర్శి యాస నరేశ్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి బానోత్ ధర్మ, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజి రమేశ్, వామపక్ష నాయకులు ఎల్లంకి మధు, యాస రోశయ్య, గార్లపాటి వెంకటి, రాయల సిద్దు, ఎస్కే చాంద్ పాషా, గార్లపాటి వీరభద్రం, బోడ అభిమిత్ర, అనుమల అశోక్, పత్తిపాటి మహేశ్, చెరుకుమల్ల రాజేశ్వరరావు, పసుపులేటి పవన్, బొల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# రైతు బీమాపై నిర్లక్ష్యం!




**రైతు బీమాపై నిర్లక్ష్యం!**

**- కొత్త రైతుల దరఖాస్తులకు నేడే ఆఖరు**

**- గత శనివారమే ప్రకటించి.. మూడు రోజులే గడువు ఇచ్చిన సర్కారు**

**- నేటి అర్ధరాత్రి నుంచే పథకం అమలు**

**- ఆగమైతున్న రైతులు**

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : 'రైతు బీమా'పై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం చేస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ఈ పథకంపై చిన్నచూస్తున్నది. ఈ ఏడాది ప్రీమియం చెల్లింపులో భాగంగా జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు కేవలం మూడు రోజులే గడువు ఇచ్చింది. 9వ తేదీన ప్రకటించి ఈ నెల 13 తేదీ వరకే అప్లికేషన్లు ఇవ్వాలని చెప్పడం, పత్రికల్లో ప్రకటనలు తప్ప ఏ మాత్రం సమాచారం ఇవ్వకపోడంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. నేటి అర్ధరాత్రి నుంచే పథకం అమల్లోకి రాబోతుండగా, పనులన్నీ వదిలి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్దకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది.

ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతులు ప్రమాదవశాత్తూగానీ, సహజంగా గానీ మరణిస్తే 5 లక్షల బీమా సదుపాయం కల్పిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని తెచ్చింది. 2018 ఆగస్టు 14 అర్ధరాత్రి నుంచే అమల్లోకి తీసుకువచ్చింది. ఈ పథకం అమలుకు ముందు చాలా రోజులే కసరత్తు చేసింది. రైతుల ఇండ్లకు వెళ్లి దరఖాస్తులు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించింది.

నెల పాటు వ్యవసాయ అధికారులు రైతుల ఇంటికే వెళ్లి వారికి కావాల్సిన దరఖాస్తులు, ఫొటోలు, పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డులు, నామినీ ఆధార్ కార్డులు, బ్యాంక్ పాసు పుస్తకాలు సేకరించగా, రైతులకూ ఎక్కడా ఇబ్బందులు రాకుండా పోయాయి. సులువుగా పథకం అమలులోకి వచ్చింది.

60 ఏండ్లలోపు ఉన్న రైతులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తించేలా ఎల్ఐసీతో ఒప్పందం చేసుకుని ఏటా ఆగస్టు 12 వరకు ప్రీమియం చెల్లిస్తూ వచ్చింది. ఏటా కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందే రైతుల్లో అర్హులు ఉంటే వారికి కూడా వర్తించేలా ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. అందుకోసం అధికారులను నెల రోజుల ముందే అప్రమత్తం చేసేది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పథకం లక్ష్యాలను నీరుగార్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటోందనే విమర్శలు వస్తున్నాయి.

**- ఇంత త్వరగా దరఖాస్తులు ఎలా..?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 2023 ఆగస్టు 12వరకు రైతు బీమాకు ప్రీమియం చెల్లింపు జరిగింది. 2024-25లో ప్రస్తుత ప్రభుత్వం ప్రీమియం చెల్లించింది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా.. లేదా.. ? అనే సందిగ్ధం వ్యక్తమైంది. ఎట్టకేలకు ఈ నెల 9న రైతు బీమా కోసం దరఖాస్తులు స్వీకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. ఆ మేరకు ఈ నెల 13 వరకు సంబంధిత ఏఈఓలకు దరఖాస్తులు చేసుకోవాలని స్పష్టం చేస్తున్నారు. అయితే ఆగస్టు 14 అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చే ఈ పథకానికి.. జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొంది, 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 మధ్య కాలంలో జన్మించిన రైతులు అర్హులని అధికారులు ప్రకటించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా ఇంత త్వరగా కొత్త రైతులకు ఎలా తెలుస్తుందనేది సందేహం.

కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన అనేక మంది రైతులకు ఇప్పటికే రైతు భరోసా పథకం వర్తించలేదు. ఇపుడు సెలవు రోజైన శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత మరుసటి రోజు ఆదివారం కూడా సెలవే కావడం, సోమ, మంగళ, బుధవారాలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉండడంతో రైతులు అధికారుల వద్దకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది.

**- రైతులది ఏమీ చేయలేని పరిస్థితి**

కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతుల సంఖ్య రైతు భరోసా సమయంలో 14 వేలకుపైగానే ఉన్నట్టు తెలుస్తున్నది. అందులో అర్హులు కనీసం 8 వేల వరకు ఉండవచ్చని అంచనా. వీరిలో ఈ మూడు రోజుల్లో ఎంత మంది దరఖాస్తు చేసుకుంటారనేది సందేహమే. రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకాలతోపాటు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం సమర్పించాల్సి ఉంటుంది. కానీ ఈ సమాచారం అర్హులైన చాలా మంది రైతులకు చేరలేదు. పత్రికా ప్రకటనలు మినహా అధికారులు విస్తృత ప్రచారం చేయలేదు.

ఈ నేపథ్యంలో చాలా మంది రైతులకు తెలిసే అవకాశాలు చాలా తక్కువ. తెలిసిన రైతులు సంబంధిత ఏఈవోల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకున్న తర్వాత రైతు బీమా పోర్టల్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. రైతులు దరఖాస్తులు చేసుకున్నా ఈ నెల 13 అర్ధరాత్రి వరకు సంబంధిత పోర్టల్లో అధికారులు అప్‌లోడ్ చేయకున్నా, చేయడంలో ఆలస్యం జరిగినా రైతు బీమా పరిధిలోకి వచ్చే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు ఈ పథకానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది.

## ఈ నెల 20 నుండి లక్కాకులమ్మ బ్రహ్మోత్సవాలు



సత్యమేవ జయతే – హనుమకొండహనుమకొండ : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఈనెల 20వ తేదీ నుంచి లక్కాకులమ్మ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వ్యవస్థాపక అధ్యక్షుడు కుక్కముడి ప్రభుదాస్ తెలిపారు. బుధవారం గట్లనర్సింగాపూర్ గ్రామంలో కోదండ రామాలయం వద్ద లక్కాకులమ్మ జాతర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ తేదీన మహాగణపతి పూజ, అమ్మవారికి పంచామృతాభిషేకములు, అలంకరణ, శక్తి హెూమము, అఖండ దీపారాధన, బోనం సమర్పణ, 21వ తేదీన అమ్మవారికి అష్టోత్తర సహస్ర నామార్చన, అభిషేకము, కుంకుమ పూజలు, ముడుపులు సమర్పించుట, 22వ తేదీన ప్రత్యేక ముడుపులు సమర్పించుట ఇత్యాది కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. సంతాన సౌభాగ్యానికి ప్రతీక మాత్రమే కాకుండా కోరిన కోరికలు తీర్చే అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. గుట్టపైన గుహలో కొలువుదీరిన లక్కాకులమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకొనేందుకు పూర్తి సదుపాయాలు కల్పించామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో లక్కాకులమ్మ జాతర ధర్మకర్తలు మండల రవీందర్, చల్లూరి రవీందర్, రాంపల్లి రాజవీరాచారి, గడల రాజయ్య, గుజ్జపు కొమురయ్య, నీలిగొండ వీరస్వామి, బామండ్లపల్లి కనుకయ్య, మంద శ్రీధర్, బామండ్లపల్లి ప్రభాకర్, మంత్రి కుమారస్వామి, సంగ సుధాకర్, సట్ల శ్రీనివాస్, రాచర్ల శివ, ఏనుగు మధు తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి జిల్లాలో 16 కిలోమీటర్లు రైతుల పాదయాత్ర




సత్యమేవ జయతే – నారాయణపేట నారాయణపేట : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి నారాయణపేట %-% కొడంగల్ ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం ఎడవెల్లి గ్రామం నుంచి మండల కేంద్రానికి 16 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. జిల్లా భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రను బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగురావు నామోజీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

అఖిలపక్ష నాయకులు నాగురావు నామోజీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, సీపీఎం జిల్లా నాయకులు వెంకట్రావు రెడ్డి, గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సలీం మాట్లాడారు. భూ నిర్వాసితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతులు 30 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రిగాని, స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు రైతుల గోడును పట్టించుకోవడంలేదని విమర్శించారు.

సకలజనుల సమ్మెతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించుకోవడం నారాయణపేట జిల్లా నాయకత్వానికి కొత్త కాదని స్పష్టం చేశారు. భూ నిర్వాసితులను ఆదుకోని పక్షంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎకరాకు రూ.60 లక్షల పరిహారం అందించాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. భూముల వాస్తవ ధరల నిర్ధారణకు కమిటీని నియమించాలని కోరారు. పాదయాత్రలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మరాజు గౌడ్, గోపాల్ రెడ్డి, శెట్టి రమేష్, అఖిలపక్ష పార్టీల నాయకులు దొబ్బలి హనుమంతు, ఎం. రఘువీర్ కిరణ్, ఆంజనేయులు గౌడ్, తరుణ్, షేక్ షమీ, రాఘవేందర్ గౌడ్, మల్ రెడ్డి పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలోప్రజలు అప్రమత్తంగా ఉండాలి..! వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అర్ధ సుధాకర్ రెడ్డి..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా .. నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండిలికరెంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దు.చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దు. రైతులు తమ పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించండి..వికారాబాద్ మున్సిపల్ సిబ్బంది అప్రమత్తం తొ పని చేయాలి ఆయన కోరారు.

# అవినీతి జోరు.. మారని తీరు

## - వరుసగా ఏసీబీకి పట్టుబడుతున్న ప్రభుత్వ అధికారులు



**అవినీతి జోరు.. మారని తీరు**

**- వరుసగా ఏసీబీకి పట్టుబడుతున్న ప్రభుత్వ అధికారులు**

**- లంచం ఇస్తేనే పనిచేస్తున్న కొన్ని శాఖల అధికారులు**

**- పలు శాఖల్లో ప్రతి పనికీ డబ్బుల డిమాండ్**

**- తాజాగా రూ.15వేలు తీసుకుంటూ పట్టుబడిన కలెక్టరేట్ ఇ-సెక్షన్ ఉద్యోగిని**

**- లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించండి..**

సత్యమేవ జయతే - వికారాబాద్ వికారాబాద్ : వరుసగా ఏసీబీ దాడులు జరుగుతున్నా జిల్లాలో పలు శాఖల్లోని అధికారుల తీరులో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. జిల్లాలోని పలు శాఖల్లోని కొందరు అధికారులు మాత్రం లంచమిస్తేనే పనిచేస్తున్నారు. వరుసగా ఏదో ఒక శాఖకు చెందిన అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్నా.. అధికారులు లంచాలు తీసుకోవడం మాత్రం మరవడం లేదు. ప్రతి పనికీ తగిన విధంగా ఆయా శాఖల అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అయితే ప్రధానంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, సర్వే అండ్ భూ రికార్డులు, వైద్యారోగ్య శాఖ, పంచాయతీరాజ్, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ శాఖల్లో ఎంతోకొంత డబ్బులు ముట్టజెప్పనిదే పనులు జరగని విధంగా ఆయా శాఖల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు, ఉద్యోగులు తయారయ్యారు.

అయితే తాజాగా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ ఇ-సెక్షన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుజాత నవాబుపేట్ మండలం వట్టిమీనపల్లికి సంబంధించిన రెండెకరాల అసైన్డ్ భూమి ప్రొసీడింగ్ ఆర్డర్‌ను తహసీల్దార్ కార్యాలయానికి పంపించేందుకుగాను రూ.15 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. మరోవైపు లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని, అవినీతికి పాల్పడితే కటకటాలు తప్పవని, ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని అవినీతి నిరోధక శాఖ అధికారులు సూచిస్తున్నారు.

- లంచమిస్తేనే పనిలో కదలిక%

%లంచమిస్తేనే పని జరుగుతుందనే విధంగా తయారయ్యారు కొందరు ప్రభుత్వ అధికారులు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి అధికారుల వరకు డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారనే ప్రచారం జోరుగా జరుగుతుంది. అయితే భూ సమస్యల పరిష్కారంలో రైతుల నుంచి రెవెన్యూ యంత్రాంగం అందినకాడికి దోచుకుంటున్నారు. భూ సమస్యల పరిష్కారంలో ఆర్ఐ రిపోర్ట్, తహసీల్దార్ అప్రూవల్ తప్పనిసరి కావడంతో చాలా మండలాల్లో డబ్బులిస్తేనే పనులు చేస్తున్నారు.

డబ్బులివ్వకపోతే ఆయా మండలాల తహసీల్దార్లు అన్ని సరిగ్గా ఉన్నా ఏదో ఒక కొర్రీలు పెడుతూ రిజెక్టు చేసేలా రిపోర్టులు పంపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఒకవేళ డబ్బులు ఇవ్వనట్లయితే తప్పుడు రిపోర్టులు పంపుతూ చేతులు దులుపుకుంటున్నట్లు వినిపిస్తుంది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్లకు వచ్చే వారిని సైతం తహసీల్దార్లు వదలడం లేదు, ఉదయం స్లాట్ ఉన్నా సాయంత్రం వరకు రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపుతూ మండలాన్ని బట్టి రెవెన్యూ అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. జిల్లాలోని పలువురు తహసీల్దార్లపై ఇటీవల పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.

ప్రతీ చిన్న పనికి డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులివ్వని వారి ఫైళ్లను పట్టించుకోవడం లేదనే ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా కొందరు తహసీల్దార్ల అవినీతి బాగోతం జిల్లా ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ప్రజాప్రతినిధుల ఒత్తిడితో ఏమి చేయలేకపోతున్నారనే ప్రచారం జరుగుతుంది. వైద్యారోగ్య శాఖలో కూడా అవినీతి పెరిగిపోయిందనే ప్రచారం జోరందుకుంది.

వైద్యారోగ్య శాఖ కార్యాలయంతోపాటు క్లినిక్‌ల తనిఖీల సీజ్‌ల పేరిట వసూళ్ల దందాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ప్రతి ఫైల్‌కు పైసలివ్వనిదే సంతకం పెట్టేది లేదని అధికారులు చెబుతుండడం విస్మయానికి గురిచేస్తుంది. అదేవిధంగా రిజిస్ట్రేషన్ల శాఖలో సంబంధిత ఉద్యోగులు రిజిస్ట్రేషన్‌కు డబ్బులిస్తేనే సంతకాలు చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

అయితే సదరు అధికారులు నేరుగా కాకుండా ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. సబ్ రిజిస్ట్రార్లతోపాటు తహసీల్దార్లు ప్రతి రిజిస్ట్రేషన్‌కు రూ.5నుంచి 10వేల వరకు వసూలు చేస్తున్నట్లు వినిపిస్తుంది. అదేవిధంగా పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ శాఖలో అయితే ప్రతి పనికి కమీషన్ ఇవ్వకతప్పని పరిస్థితి నెలకొంది. ఆయా శాఖలను బట్టి 5 శాతం, 3, 2 శాతం మేర కమీషన్ ముట్టజెప్పాల్సిందే.

మున్సిపల్ శాఖలో చివరకు చెక్కుపై సంతకం చేసేందుకు కూడా రూ.2వేలు ఇస్తేనే సంబంధిత ఉద్యోగులు సంతకం పెడుతున్నట్లు కాంట్రాక్టర్లు చెప్పుకుంటున్నారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖలో అయితే పై అధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు ఎంత పర్సంటేజ్ ఇవ్వాలనేది ముందే చెబుతారట.

- అవినీతిపరుల వివరాలు..

జిల్లాలో ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయంలో అవినీతిపరులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడుతున్నారు. జిల్లాలో తాజాగా నవాబుపేట్ మండలం వట్టిమీనపల్లికి చెందిన రెండెకరాల అసైన్డ్ భూమి ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీని తహసీల్దార్ కార్యాలయానికి పంపించేందుకుగాను రూ.15 వేల లంచం తీసుకుంటూ కలెక్టరేట్‌లోని రెవెన్యూ ఇ-సెక్షన్ ఉద్యోగిని ఏసీబీకి పట్టుబడింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన రెండెకరాల అసైన్డ్ భూమిని తన తల్లి పేరిట మార్చేందుకుగాను తహసీల్దార్ కార్యాలయం నుంచి ఫైల్‌ను పంపించగా, ప్రొసీడింగ్ కాపీని కలెక్టర్‌కు అందజేసేందుకు రూ.5 వేల లంచం డిమాండ్ చేయగా, బాధితులు గూగుల్ పే ద్వారా జూనియర్ అసిస్టెంట్ సుజాతకు అందజేశారు.

అయితే కలెక్టర్ సంతకం తర్వాత ప్రొసీడింగ్ ఆర్డర్‌ను తిరిగి నవాబుపేట్ తహసీల్దార్ కార్యాలయానికి పంపేందుకు మళ్లీ రూ.20వేల లంచాన్ని డిమాండ్ చేయగా, బాధితుడు రూ.15 వేలు ఇచ్చేందుకు ఒప్పుకున్న బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని రికార్డింగ్ రూం సమీపంలో బాధితుల నుంచి రూ.15వేల లంచం జూనియర్ అసిస్టెంట్ సుజాత తీసుకున్నది. అప్పటికే కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న ఏసీబీ అధికారులు సోదాలు చేసి రూ.15వేలను స్వాధీనం చేసుకొని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

అదేవిధంగా మూడు నెలల క్రితం నాగసముందర్ గ్రామంలో డబ్బా ఏర్పాటు విషయంలో ఏర్పడిన పంచాయతీలో ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ రూ.30వేలు లంచం తీసుకుంటూ డ్రైవర్‌తోపాటు ఏసీబీకి పట్టుబడ్డారు. ఐదు నెలల క్రితం ఎక్సైజ్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంబంధిత కార్యాలయంలోని ఉద్యోగి పింఛన్ ఫైల్ విషయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుడిన విషయం తెలిసిందే.

అదేవిధంగా ఏడాది క్రితం కలెక్టరేట్ కార్యాలయంలోని టీఎస్ఈడబ్ల్యుఐసీ కార్యాలయంలో సైట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఇర్ఫాన్ ఓ సివిల్ కాంట్రాక్టర్ నుంచి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పరిగి రోడ్డులో రూ.5వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదేవిధంగా పరిగిలో విద్యుత్ శాఖ ఏఈ లంచం తీసుకుంటూ పట్టుబడగా, ఏడాది క్రితం ఓ కాంట్రాక్టు విషయంలో లంచం తీసుకుంటుండగా ఏఆర్ డీఎస్పీ ఏసీబీకి పట్టుబడిన విషయం తెలిసిందే. అదేవిధంగా గతంలో పరిగి డిప్యూటీ తహసీల్దార్ రూ.15వేలు లంచం తీసుకుంటూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏసీబీ అధికారులకు చిక్కారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు అవస్థలు



సత్యమేవ జయతే - సిద్దిపేట

సిద్దిపేట : అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్ కేటాయించారు. ఆ ట్రాక్టర్‌తో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేసేవారు. కానీ ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండడంతో కనీసం చెత్త ట్రాక్టర్లు నడిపించే పరిస్థితి లేదు. వీధుల నిండా చెత్త పేరుకుపోయి గ్రామాలు అపరిశుభ్రంగా మారిపోయాయి. పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాల్సిన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమకేమీ పట్టనట్లుగా

వ్యవరిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని చాలా గ్రామాల్లో చెత్త ట్రాక్టర్లు డీజిల్ లేక నడిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. అయితే పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వలన పంచాయతీ కార్యదర్శులు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. గ్రామాలు దేశానికే పట్టుకొమ్మలని, గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో అభివృద్ధి పథంలో నడిస్తే దేశం అభివృద్ధి చెందుతుందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను కేటాయించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో చెత్త సేకరణ నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ ఉందని, ఆర్థిక భారం ఎక్కువైందని గ్రామ పంచాయతీలకు నిధులు రావడం లేదు. దాంతో గ్రామాలలో ఎలాంటి పనులు జరగడం లేదు. మురికి కాలువలు శుభ్రం చేయడం, దోమలు ఈగల నివారణకు మందును పిచికారి చేయడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, మంచినీటి సమస్య ఇలా ఏ ఒక్క పని కూడా సక్రమంగా కొనసాగడం లేదు. వాటితోపాటు చెత్త సేకరణ కూడా ఆగిపోవడంతో ట్రాక్టర్లు మూలన పడ్డాయి.

రాయపోల్ మండలంలోని ముంగీస్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన చెత్త ట్రాక్టర్‌ను చెట్లపొదల మధ్య నిరుపయోగంగా వదిలేశారు. ఆ ట్రాక్టర్ చుట్టూ పచ్చగడ్డి, పిచ్చి మొక్కలు, చెట్లు ఏపుగా పెరిగి ట్రాక్టర్ కనిపించకుండా పోయింది. గత ఎనిమిది నెలల నుంచి గ్రామంలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు స్పందించి గ్రామంలో చెత్త సేకరణ కోసం యధావిధిగా ట్రాక్టర్ నడపాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి.జిల్లా కలెక్టర్ ప్రతీక్

. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..బుధవారం కలెక్టరేట్లోని ఎన్ ఐ సి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు.

రానున్న మూడు రోజులు సెలవులు ఉన్నందున అనంతగిరి కి పర్యాటకులు ఎవ్వరు కూడా రాకుడదని, అనంతగిరి ట్రెక్కింగ్ ను మూసి వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

అదికారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్బంగా తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున జిల్లా లో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని , ప్రజలకు , పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాదులు




రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున (15 సెంటీ మీటర్ల )వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు .అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి ఆదేశించారు.

జిల్లా లో 155 సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు , అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల లో యాంటి స్నేక్ వినాన్ (%ూూ౦%) మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ,సిభ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశు వుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువే ల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు.72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్ తో రెడి గా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తో సమన్వయము చేసుకుంటామన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ - 7995061192, 08416235291 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఆర్డి ఓ వాసు చంద్ర . ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# డ్రగ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలి



సత్యమేవ జయతే - కోదాడ కోదాడ : డ్రగ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలని కే.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడ ప్రిన్సిపాల్ రమణారెడ్డి అన్నారు. బుధవారం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో మాదక ద్రవ్యాల నిషేధంపై అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకూడదన్నారు. అలా అయినట్లయితే దేశ భవిష్యత్, సమాజ భవిష్యత్, కుటుంబ భవిష్యత్, వ్యక్తిగత భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. ముఖ్యంగా మత్తు పదార్థాలు, వివిధ రకాల మాదక ద్రవ్యాలు ఉపయోగించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వీటిని రవాణా చేసే వారిని, సహకరించే వారిని శిక్షిస్తుందని, అందుకే చెడు అలవాట్లకు దూరంగా ఉండి యువత బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు, జి.యాదగిరి, వి.బల భీమారావు, ఆర్.రమేశ్, పి.రాజేశ్, ఎం.రత్నకుమారి, బి.రమేశ్ బాబు, జి.వెంకన్న, కె.రామరాజు, జి.రవి కిరణ్ , కె.సతీశ్, ఎస్.గోపికృష్ణ, ఎస్.కే.ఆరిఫ్, కె.శాంతయ్య, ఎన్.జ్యోతిలక్ష్మి, ఆర్.చంద్రశేఖర్, టి.మమత. డి.ఎస్.రావు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ముమ్మర తనిఖీలు

## - చందానగర్‌లో జ్యువెలరీ షాపులో చోరీ



సత్యమేవ జయతే - పటాన్‌చెరు పటాన్‌చెరు : హైదరాబాద్‌లో ని చందానగర్ ఖజానా జ్యువెలరీలో దుండగులు తుపాకులతో వచ్చి సిబ్బందిపై కా ల్పులు జరిపి బంగారం, వెండి ఆభరణ లు చోరీచేసి పాపోయారు. మంగళవా రం పటాన్‌చెరు పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. పటాన్‌చెరు ఎస్‌హెచ్‌వో వినాయకరెడ్డి, ఎస్సై సుభాశ్ ఆధ్వర్యంలో 65వ జాతీయ రహదారిపై తనిఖీలు చేశారు.

చందానగర్ ఖజానా జ్యువెలరీ షాపులోకి ఆరుగురు దుండగులు తుపాకులతో లోపలికి వెళ్లగా, ఒకరు బయట ఉన్నట్లు సీసీ కెమెరా పుటేజీలో నమోదైందని పోలీసులు తెలిపారు. బంగారం షాపులో దొంగతనం చేసిన వారు పటాన్‌చెరు వైపు వచ్చినట్లు సీసీ కెమెరాల్లో నమోదు కావడంతో పటాన్‌చెరు పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. దుండగుల వద్ద తుపాకులు ఉన్నట్లు చందానగర్ పోలీసులు సమాచారం ఇవ్వడంతో పటాన్‌చెరు పోలీసులు తుపాకులు పట్టుకుని వాహనాలు తనిఖీలు చేశారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పుర్,పటాన్‌చెరు పీఎస్‌ల పరిధిలో పోలీసు లు వాహనాలను తనిఖీ చేశారు. రామచందపురం, పటాన్‌చెరు, అమీన్‌పుర్,పటాన్‌చెరు పోలీసులు రాత్రి పెట్రోలింగ్ ముమ్మరం చేశారు.


# జోగిపేట సీఐ గన్ మిస్‌ఫైర్




సత్యమేవ జయతే - జోగిపేట జోగిపేట : సంగారెడ్డి జిల్లా జోగిపేట సీఐ కార్యాలయంలో గన్ మిస్‌ఫైర్ కావడంతో తృటిలో ప్రమాదం తప్పింది. జోగిపేట సీఐ అనిల్‌కుమార్ మంగళవారం జోగిపేట ఠాణాలోని తన గదిలో రివాల్వర్ శుభ్రం చేస్తుండగా అనుకోకుండా పేలింది. దీంతో ఒక్కసారిగా సిబ్బందితో పాటు కార్యాలయం వద్ద ఉన్న జనం ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని చందానగర్‌లోని ఓ జ్యువెలరీలో చోరీ జరిగింది.

జ్యువెలరీలో చోరీచేసిన నిందితులు జహీరాబాద్ వైపు వెళ్లినట్లు పోపస్ ఉన్నతాధికారులు సంగారెడ్డి జిల్లా పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో జోగిపేట సీఐ అన్ని ఠాణాల సిబ్బందిని అప్రమత్తంచేశారు. సరిహద్దు బార్డర్ చెక్‌పోస్టుల వద్ద పోలీసులు తనిఖీలు చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా అన్ని ఠాణాల సిబ్బంది తమ ఆయుధాలను సరిచూ సుకోవాలని చెప్పి సీఐ సైతం తగిన జాగ్రత్తలతో ఆయన గన్ శుభ్రం చేసుండగా రివాల్వర్ ట్రిగర్‌కు చేయి తగిలి ఓ హెడ్ కానిస్టేబుల్ పక్కన నుంచే బుల్లెట్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు ఎవరూ స్పందించలేదు.

# వికారాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎవరు బయటకు రావద్దు.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ నియోజకవర్గం ప్రజలు రాబోయే 2.3 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్ని బయటకు రావద్దు.వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్. అన్నారు.ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ కార్యకర్తలు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాట్లులో ఉండాలని ప్రజలకు అవసరం మైన సహాయ కార్యక్రమం లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లా అధికారులు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తం ఉండాలి అన్ని అన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 14 ఆగస్టు 2025

## ఆరు రోజుల్లో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు : ఆర్టీసీ ఎండీ సజ్జనార్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు.

గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగించుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు.

రద్దీలోనూ మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

## హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు.

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : హత్య కేసులో ఇద్దరు వ్యక్తులకు జీవిత ఖైదు పడిందని జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి. తెలిపారు. 2012 సంవత్సరంలో వికారాబాద్‌లో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాడు జీవిత ఖైదు విధించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఇట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

2012 సంవత్సరంలో వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీకి చెందిన మిర్యాల భాగ్యలక్ష్మిని ఆమె భర్త మిర్యాల రాజు మరియు అతని పెదనాన్న కుమారుడు మల్లేశం కలిసి దారుణంగా హత్య చేశారు. మిర్యాల రాజు జులాయిగా తిరుగుతూ, మద్యానికి బానిసయ్యాడు. తన సొంత ఇంటిని అమ్మాలని ప్రయత్నించగా, భార్య భాగ్యలక్ష్మి పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిని అమ్మవద్దని అభ్యర్థించింది. దీంతో ఆగ్రహానికి గురైన రాజు, మల్లేశంతో కలిసి 29.05.2012న భాగ్యలక్ష్మి మెడకు కేబుల్ వైర్ చుట్టి హత్య చేశారు.

ఈ ఘటనపై మృతురాలి తల్లి కుర్వ కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ లచ్చి రామ్ క్రైమ్ నంబర్ 143/2012, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విని, నిందితులు మిర్యాల రాజు, మల్లేశంలను దోషులుగా నిర్ధారించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ బుధవారం నాడు తుది తీర్పు వెలువరించారు.

ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు మరియు ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అభినందించారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి లచ్చిరామ్, అప్పటి ఎస్ఐ శ్రీనివాస్, ప్రస్తుత వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ భీమ్ కుమార్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్ మరియు లైజన్ ఆఫీసర్ బి. వీరన్న (ఎస్ఐ)లను ఆయన పేరు పేరునా ప్రశంసించారు. నేరస్థులకు శిక్ష పడినప్పుడు మాత్రమే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు..

## రెండు రోజుల క్రితం గల్లంతైన వ్యక్తి.. మృతదేహం లభ్యం



సత్య మేవ జయతే జహీరాబాద్ నారింజ వాగులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ లభించింది. రెండు రోజుల క్రితం గల్లంతైన బోనాల భాస్కర్ (45) మృతదేహం బుధవారం లభించింది. ఆర్డీఓ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులతో పాటు టీజీఎఫ్డీ రెస్కూ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం వరద ఉధృతి తగ్గడంతో రెస్క్యూ బృందాలు వాగు పొడవునా కాలినడకన గాలింపు చేపట్టారు. వాగు పక్కన చెరుకు తోట సమీపంలో ఆయన మృతదేహం కనిపించినట్లు సమాచారం. జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొట్ పల్లి గ్రామానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి గత సోమవారం ప్రమాదవశాత్తు నారింజ వాగులోకి కాలుజారి పడిపోయి గల్లంతయ్యాడు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు మొదలు పెట్టారు. వ్యక్తి ఆచూకీ కోసం రెస్క్యూ బృందాలు కూడా రంగంలోకి దిగి గాలించాయి. వరద ఉధృతితో గాలింపు చర్యలకు అంతరాయం కలగడంతో ఆలస్యంగా మృతదేహం లభించినట్లు సీఐ. శివలింగం చెప్పారు. జహీరాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ఉద్యోగుల పదోన్నతిపై పెద్ద కన్ను

### ఉద్యోగుల పదోన్నతిపై పెద్ద కన్ను

### - జీహెచ్ఎంసీ పాలక మండలి చివరి రోజుల్లో కొందరు పెద్దల రాజకీయాలు

### - అసలైన అర్హులను పక్కన పెట్టేసిన వైనం

### - వచ్చే నెలలో ఇచ్చే వాళ్ల కోసం వ్యూహాలు

### - అందన కాడికి వెనకేసుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు

### - హాట్ టాపిక్‌గా మారిన 'పెద్ద' వ్యవహారం




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తమ పదవీ కాలం పూర్తవుతుండటంతో అందిన కాడికి దండుకోవాలని జీహెచ్ఎంసీ పాలక మండలిలోని కొందరు పెద్దలు అక్రమార్జనపై ఫోకస్ పెట్టినట్లు కార్మిక, ఉద్యోగ సంఘాలు చర్చించుకుంటున్నాయి. అందు కోసమే కొందరు పెద్దలు రాజకీయాలు చేస్తున్నారా? అంటే ఉద్యోగ కార్మిక వర్గాల నుంచి అవుననే సమాధానం వస్తున్నది. ఇటీవల జరుగుతున్న ఘటనలే అందుకు నిదర్శనంగా ఉంటున్నాయని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

ఫిబ్రవరి 11వ తేదీతో పాలక మండలి అధికారిక గడువు ముగుస్తుండటంతో మిగిలిన కొన్ని రోజుల్లో వీలైనంత ఎక్కువ కూడబెట్టుకునేందుకు పాలక వర్గం పెద్దలు పలువురు బరితెగించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎవరితో ఎలాంటి సంబంధం లేకుండా అడ్మిన్ సెక్షన్‌లో రొటీన్ ప్రాసెస్‌గా జరిగిపోయే పదోన్నతుల ప్రక్రియలోనూ కలుగజేసుకొని అడ్డంకులు సృష్టిస్తున్నట్లు కొందరు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

జీహెచ్ఎంసీ రికార్డు అసిస్టెంట్ మొదలు జూనియర్, సీనియర్, సూపరింటెండెంట్,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పోస్టుల వరకు పదోన్నతులు పొందేందుకు వందలాది మంది ఉద్యోగులకు అర్హత ఉన్నా, పాలక మండలి ఉద్దేశపూర్వకంగా పలు సాకులు చెబుతూ ఆ ప్రక్రియను నిలిపేసిందని సమాచారం. అయితే పాలక మండలి పెద్ద చెప్పినట్లు వినే వారికి, డిమాండ్ చేసిన మొత్తాన్ని సమర్పించుకునే వాళ్లకు మాత్రం పదోన్నతులు దక్కుతాయనే ఉద్యోగులలో చర్చ జరుగుతున్నది.

ప్రధానంగా సూపరింటెండెంట్ నుంచి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లుగా పదోన్నతులు పొందాల్సిన ఉద్యోగులు సుమారు 80 మంది వరకు ఉండగా.. ఇటీవల కేవలం 22 మందికి పదోన్నతులను కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు వెలువడేందుకు కూడా పాలక మండలి పెద్ద ప్రమేయమున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పాలక మండలిలో తానే పెద్దనని అన్నీ తానుగా చక్రం తిప్పుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఇటీవల 22 మందికి ఇచ్చిన పదోన్నతుల ఉత్తర్వులకు సైతం భారీగా లంచాలు తీసుకున్నారని, ఆ తరువాతే వారికి పదోన్నతిపై గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. వీరిలో రిటైర్డుమెంట్ రోజు పదోన్నతి పొందిన ఉద్యోగి సైతం ఉన్నారు. అర్హులైన చిరుద్యోగులకు సకాలంలో పదోన్నతులను కల్పించాలని ఇప్పటి వరకు పలు యూనియన్లు చాలా సార్లు కమిషనర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. అయితే గత కమిషనర్ హయాంలో ప్రమోషన్ల లిస్ట్ తయారు కాగా, పదోన్నతుల ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేసేందుకు విజిలెన్స్ ఎంక్వైరీ అంటూ కొర్రీలు పెట్టినట్లు సమాచారం.ఆ తరువాత పదోన్నతులకు అర్హత కల్గిన 22 మంది పాలక మండలి పెద్ద ఆఫీసులోని ఓ పెద్ద మనిషిని కలిసిన తరువాతే ఆ పదోన్నతుల ఆదేశాలు వెలువడ్డాయని ఉద్యోగులు మాట్లాడుకుంటున్నారు. రికార్డు అసిస్టెంట్ మొదలు జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పోస్టుల వరకు పదోన్నతులకు సిద్ధంగా ఉన్న ఉద్యోగులు వందల్లో ఉంటారని సమాచారం.

– రేపు స్టాండింగ్ కమిటీ సమావేశం..?

ఈ నెల 14న జరుగనున్న స్టాండింగ్ కమిటీ సమావేశంలో నాలుగు క్యాడర్లకు సంబంధించిన పదోన్నతులపై చర్చ జరిగే అవకాశమున్నట్లు సమాచారం. కొద్ది సంవత్సరాల క్రితమే జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పోస్టులో పదోన్నతులకు అర్హత ఉన్నా ఉద్యోగులకు ఆ పదోన్నతులు ఇవ్వకుండా నిలిపివేసేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఉద్యోగ వర్గాల్లో చర్చించుకుంటున్నారు.

సెప్టెంబర్ మాసం కల్లా పదోన్నతులకు అర్హత సాధించే పదుల సంఖ్యలో ఉన్న కొందరు ఉద్యోగుల కోసం ఇప్పటికే అర్హత ఉన్న వారికి ఇవ్వకుండా పదోన్నతులకు బ్రేక్ వేసేందుకు పాలక మండలి పెద్దలు కొందరు పెద్ద వ్యూహాలు రచించినట్లు సమాచారం. ఇందుకు 14వ తేదీన జరిగే స్టాండింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకునేలా ప్లాన్ చేసినట్లు సమాచారం.

## పీసీబీ ఉన్నతాధికారులపై రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఫైర్..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.

ఫార్మా, బల్క్ డ్రగ్ పరిశ్రమల అనుమతుల విషయంలో అవకతవకలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆగ్రహం.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను మంత్రి తెలిపిన పీసీబీ అధికారులు.

సీపీసీబీ(సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కి అందిన ఫిర్యాదుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్న మంత్రి.

అనుమతులు లేని, అనుమతుల టైం అయిపోయిన కంపెనీలను ఎన్నిసార్లు రైడ్స్ చేశారో... స్థానికంగా గ్రౌండ్ వాటర్ కలుషితం అవుతున్న స్టేటస్ చెక్ చేస్తున్న తీరును అడిగిన మంత్రి సురేఖ.

గ్రౌండ్ వాటర్ కలుషితం అయిన ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ నుండి డ్రైవ్ చేపించారా? అంటూ ప్రశ్నలు.... ఎంతటి వారైనా పర్యావరణ పరిరక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని అధికారులకు స్పష్టం చేసిన మంత్రి.

ప్రభుత్వం తరఫున టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించిన మంత్రి... ఆ టాస్క్ ఫోర్స్ కమిటీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపీఎస్ ఆఫీసర్, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎన్విరాన్మెంటల్ పరిరక్షకులు, సెంట్రల్ పిసిబి అధికారులు కూడా ఇందులో చేర్చి ఉన్నత స్థాయి కమిటీని వేస్తామని సుస్పష్టీకరణ.

అయితే, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఇన్‌స్పెక్షన్ చేస్తున్నట్టు మంత్రి సురేఖకి వివరించిన పీసీబీ మెంబర్ సెక్రటరీ జి. రవి.

కంప్యూటరైజ్డ్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియ కూడా చేపడుతున్నట్టు వెల్లడిచారు జనావాసాలున్న చోట ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు వాటిని స్థానచలనం చేసేందుకు కసరత్తు చేయాలని మంత్రి ఆదేశం.

సీఎం రేవంత్ రెడ్డి కూడా ఔటర్ రింగు రోడ్డు అవతలనే ఫార్మా కంపెనీలుండాలని చెప్పారని... ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలోనే నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పలు ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు. నీటి కలుషితం కాకుండా ఉండేందుకు ఏ చర్యలు



తీసుకుంటున్నారో మంత్రికి తెలిపారు.

నీటి కలుషితం కావొద్దని... భావి తరాలకు నీటి వనరులను అందజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మంత్రి సురేఖ సూచన చేశారు.

పొల్యూషన్ కంట్రోల్ ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని... అందుకు సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందజేయాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో సెక్రటేరియట్‌లో బుధవారం ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులతో భేటీ.

కాగా, ఈ సమావేశానికి హాజరైన అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి, సీఈ రఘు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, వెంకన్న, రవిశంకర్, పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల నుంచి పరిశ్రల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు..

అయితే, చాలా ముఖ్యమైన సమావేశానికి కొన్ని కంపెనీ ప్రతినిధులు రాకపోవడం ఏంటన్న మంత్రి సురేఖ.ఇంతటి ముఖ్యమైన సమావేశానికి ఆయా కంపెనీలు వారి సంస్థల్లోని చిన్న చితకా ఉద్యోగులను పంపడం సరికాదు.పర్యావరణ శాఖ మంత్రి అనే ఛైర్ కి గౌరవం ఇవ్వాల్సి అనివార్యత ఉందన్న విషయం గుర్తించాలి. ఆ విషయాన్ని సదరు కంపెనీల ప్రతినిధులు గుర్తించాలి.

అనుమతుల్లో ఉదాశీనత సరికాదు. ఎక్కడైనా ఇష్టారీతిన వ్యవహరిస్తే ఊరుకునేది లేదు.

చౌటుప్పల్ ఏరియా నుంచి పర్యావరణ పరిరక్షణ, నీటి కలుషితం మీద విపరీతమైన ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిపై చాలా కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు.

పర్యావరణ చట్టాల మేరకు పీసీబీ అన్ని అధికారులున్నాయన్న విషయం మరిచిపోవద్దు.

నిబంధనలు, ప్రమాణాల మేరకు చర్యలు తీసుకుంటనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. నీటి కలుషితం కూడా తగ్గుతుందని గుర్తు చేస్తున్న.

రెయిన్ వాటర్ ను కలుషితం చేయకూడదు. గాలి కలుషితం చర్యలు సాధ్యమైనంత తగ్గించాలి.

కలుషితం జరిగి మానవ ఇబ్బందులు జరిగే కంటే ముందు నివారిస్తే మంచిదని మంత్రి పరిశ్రమ ప్రతినిధులు, పీసీబీ అధికారులకు హితవు పలికారు.

కరోనా తర్వాత చిన్న చిన్న విషయాలకే మరణాలు సంభవిస్తున్నాయని... అయితే, కరోనా తర్వాత పర్యావరణ పరిరక్షణ మరింత కీలకమైందన్నారు.

సిగాచి ఘటన తర్వాత కంపెనీల్లో మరింత భద్రత అవసరమన్న విషయం గుర్తించాలన్నారు.

మీ మీ కంపెనీల్లో ఏది ఎలా ఉందో మీకే బాగా తెలుసు అని గుర్తు చేశారు. అందుచేత, సెల్ఫ్ ఇన్స్‌పెక్షన్ చేసుకోవాలన్నారు. పీసీబీ తరఫున కూడా రైడ్స్ జరుగుతాయని అన్నారు..

## గౌరవ డాక్టరేట్ ఇస్రో చైర్మన్ కు కాదు గద్దర్ కు ఇవ్వాలి.

### - డాక్టర్. పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు.



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తొలి తెలంగాణా, మలి తెలంగాణ ఉద్యమానికి తన పాట అట తో తెలంగాణా ప్రజలను చైతన్యం చేసి చివరికి తెలంగాణ ద్రోహుల చేతిలో బుల్లెట్ లతో చావు వరకు వెళ్లి చివరికి బతికి చివరి శ్వాస వరకు ప్రజల కోసమే తన ప్రభుత్వ ఉద్యోగం, భార్య పిల్లలను వదిలేసి తెలంగాణ న నే గాక మొత్తం మానవ సమాజం కోసం పనిచేసిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్ట రేట్ ఇవ్వాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ ఉస్మానియా వైస్ ఛాన్సలర్ ఏం. కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఇస్రో చైర్మన్ ఒక ప్రభుత్వ ఉద్యోగి తన పని తాను చేశారు తప్ప ఈ దేశ ప్రజల కోసం ఎలాంటి త్యాగం చేయలేదని కనుక ఉస్మానియా యూనివర్సిటీ ఇచ్చే గౌరవ డాక్టర్ కు ఇస్రో చైర్మన్ కంటే గద్దర్ కె అన్ని రకాల అర్హతలు ఇన్నాయి. కానీ వైస్ ఛాన్సర్ తన ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ కు అంబంధించిన ఇంజినీర్ కావడం రాజకీయ పార్టీ ల ఒత్తిడి తో ఇస్రో చైర్మన్ నారాయణ కు అయనకు గౌరవ డాక్ట రేట్ ఖరారు చేయడం అన్యాయం అని పబ్బతి శ్రీకృష్ణ విమర్శించారు.

## జి.హెచ్.ఎం.సి కమీషనర్ కర్ణన్ ను బీజేపీ కార్పొరేటర్లు

### - ఈ రోజు బీజేపీ కార్పొరేటర్లు జి.హెచ్.ఎం.సి కమీషనర్ కర్ణన్ ను కలవడం జరిగింది.




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : హైడ్రా తో స్థానిక కార్పొరేటర్లు, సర్కిల్ స్థాయి అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల ఇప్పుడు పడుతున్న వర్షాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నరా న్నారు.

హైడ్రా మరియు జి. హెచ్.ఎం.సి లో తీవ్ర సమన్వయ లోపం ఏర్పడిందన్నారు. నగరంలో వరదల పై పదికి పైగా నివేదికలున్నా అన్ని బుట్ట దాఖాలాలు అయ్యాయి అన్నారు.

వీధి కుక్కల పైన, ఢిల్లీ పై సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పును భాగ్యనగరం లో సైతం అనుసరించాలని డిమాండ్ చేసారు.

ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రభుత్వం దీని పై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమం లో మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోతున్న స్తానిక సంస్తల ఎన్నికలల్లో సత్తా చాటనున్న దళిత బహుజనులు

### - సంగారెడ్డి జిల్లా స్వేరోస్ నెట్వర్క్ స్పోక్ పర్సన్ మల్లేష్ గౌడ్



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది పార్టీ పరంగా బీసీలకు 42% రిజర్వేషన్లను ఇవ్వడంపై ఈనెల 18న క్యాబినెట్ భేటీలో చర్చించి సీఎం ప్రకటించే అవకాశం ఉందని పంచాయతీ అధికారులతో ఆయన సమీక్షించనున్నారు అటు ఎన్నికల నిర్వహణకు గుజరాత్ నుండి 37,530 బ్యాలెట్ బాక్సులు హైదరాబాద్ కు వచ్చాయి వాటిని నేడు లేదా రేపు జిల్లాల వారీగా పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు కానీ సర్పంచ్ ఎన్నికల సమయంలో విలేజీలలో ఉన్నటువంటి కులాల దామాషా ప్రకారం వారికి అవకాశం ఇవ్వాలి అంటే ఆ విలేజ్లో ఎస్సీలకు బీసీలకు అదేవిధంగా మిగతా కులాలను ఓటర్ల దామాషా ప్రకారం అక్కడ సర్పంచ్లుగా ఎన్నుకునే అవకాశం కల్పించాలి విలేజిలోని బీసీ కులాలు సపోజ్ గా తీసుకుంటే 400 పైచిలుకు బీసీలవి ఉంటే ఎస్సీలవి ఉదాహరణకు 500 గా ఉంటే ఓటర్ లిస్ట్ ను పరిశీలించిన తర్వాత ఎవరి ఓటు హక్కు ఎక్కువగా ఉంటే వారికి సీట్లను కేటాయించాలి లేదంటే సర్పంచ్ ఎన్నికలను బైక్ అవుట్ చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది.

సత్యమేవ జయతే


# ఈ ఫుడ్స్ మీ శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ మంచులా కరిగిస్తాయి..

నేటి జీవనశైలి, తప్పుడు ఆహారం మన ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతున్నాయి. అధిక కొలెస్ట్రాల్ అనేది చాలా మందిని వేధిస్తున్న సమస్య. జంక్ ఫుడ్ తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ తోపాటు పలు అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం గుండె ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవడం తప్పనిసరని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కన్సల్టెంట్ పోషకాహార నిపుణుడు రూపాలి దత్తా, "అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడానికి మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం, శరీర బరువు, ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకమని తెలిపారు. , కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించగల ఐదు ఆకర్షణీయమైన ఆహారాల కలయిక గురించి పేర్కొన్నారు.అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, ముఖ్యంగా పెరిగిన %ణాణూ% లేదా "చెడు" కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యానికి ముప్పును కలిగిస్తాయి. హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే అవకాశాలను గణనీయంగా పెంచుతాయి. %ణాణూ% కొలెస్ట్రాల్ ధమనులలో పేరుకుపోతుంది, రక్త నాళాలను ఇరుకైన, గట్టిపడే ఫలకాలను ఏర్పరుస్తుంది. కాలక్రమేణా, ఇది గుండెపోటులు, స్ట్రోకులు మరియు కొరోనరీ ఆర్టరీ వ్యాధి వంటి వివిధ హృదయనాళ పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. శరీరంలో నుంచి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకునేందు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇవి కూడా చదవండి

కొలెస్ట్రాల్‌ను "మంచి" కొలెస్ట్రాల్‌గా పరిగణిస్తారు, ఎందుకంటే ఇది రక్తప్రవాహం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. మరోవైపు, ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను "చెడు" కొలెస్ట్రాల్ అని పిలుస్తారు, ఎందుకంటే అధిక స్థాయిలు ధమనులలో ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి.

ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను ఎలా తగ్గించడంలో సహాయపడుతుంది?

తక్కువ సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్, ఫైబర్ అధికంగా ఉండే, గుండె-ఆరోగ్యకరమైన పోషకాలను కలిగి ఉన్న ఆహారాలను చేర్చడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇటువంటి ఆహారాలు %ణాణూ% కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాదు మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి ఉత్తమ ఆహారాలు ఇవే:



1. బ్రౌన్ రైస్‌తో పప్పు తినండి:

అన్నం, పప్పు ఈ కాంబినేషన్ ను భారతీయులు చాలా ఇష్టపడుతారు. చాలా మంది ఈ కలయికలో వైట్ రైస్‌ను ఎంచుకున్నప్పటికీ, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్న వ్యక్తులు వైట్ రైస్ కు బదులు బ్రౌన్ రైస్ ఎంచుకోవాలి. బ్రౌన్ రైస్‌లో ఉండే నూనె చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

2. పెరుగు, బాదం:

పెరుగు, బాదం రెండూ కూడా పోషక శక్తి కేంద్రాలు. సాధారణంగా వీటిని విడిగా తింటుంటాం. అయినప్పటికీ ఈ రెండు కలిపి తింటే అవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. బాదంపప్పులో సంతృప్త కొవ్వు ఆమ్లాలు తక్కువగా ఉంటాయి, అయితే పెరుగులో ప్రోబయోటిక్‌లు ఉన్నాయి, ఈ కలయిక కొలెస్ట్రాల్ నిర్వహణలో అద్భుతంగా పనిచేస్తాయి. సంతృప్తికరమైన, పోషకమైన ఆహారం కోసం ప్రతిరోజూ పెరుగుతోపాటు బాదం తినండి.

3. వెల్లుల్లి, ఉల్లిపాయ:

వెల్లుల్లి, ఉల్లిపాయిలు భారతీయ వంటకాలకు మరింత రుచిని జోడించడమే కాకుండా అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్-తగ్గించే లక్షణాలకు ప్రసిద్ధి. ఈ రెండూ కూడా చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో కీలకం పనిచేస్తాయి.

4. గ్రీన్ టీ, నిమ్మరసం

గ్రీన్ టీ, బరువు తగ్గించే ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. యాంటీఆక్సిడెంట్లతో నిండిన గ్రీన్ టీ కొలెస్ట్రాల్-తగ్గించే గుణాలను కలిగి ఉంది. గ్రీన్ టీలో నిమ్మరసం కొన్ని చుక్కలను కలపండి. నిమ్మరసంలో ఉండే ఫ్లేవనాయిడ్లు దాని కొలెస్ట్రాల్-నియంత్రణ సామర్థ్యాన్ని మరింతగా పెంచుతాయి. ఈ రిఫ్రెష్ టీని వేడిగా లేదా చల్లగా తాగండి.

5. పసుపు, నల్ల మిరియాలు:

పురాతన భారతీయ వంటగది ప్రధానమైన పసుపు , కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. కొలెస్ట్రాల్-చికిత్స సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన పైపెరిన్ అనే సమ్మేళనాన్ని కలిగి ఉన్న నల్ల మిరియాలు, కొలెస్ట్రాల్-తగ్గించే ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా సూప్ లలో చేర్చుకున్నట్లయితే చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.ఈ ఫుడ్ కాంబినేషన్‌లను మీ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా, కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు

## మహిళలకు జింక్ ఎందుకు ముఖ్యం అది లేకపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?




స్త్రీ శరీరం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. ఇది యుక్తవయస్సు నుండి గర్భం, తల్లిపాలు, రుతువిరతి వరకు అనేక మార్పులకు లోనవుతుంది. శరీరానికి ఐరన్, కాల్షియం ఎంత అవసరమో, జింక్ ఉనికి కూడా అంతే ముఖ్యం. మన శరీరంలో పోషకాలు ఉండటం మంచి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. జింక్ మన ఆరోగ్యానికి అవసరమైన ఖనిజాలలో ఒకటి. దాని లోపం అనేక సమస్యలను కలిగిస్తుంది.

జింక్ చర్మ ఆరోగ్యానికి మంచిది:

జింక్ యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాల వల్ల మొటిమలు, తామర, ఇతర చర్మ సమస్యలను నివారించవచ్చు. ఇది ఆరోగ్యకరమైన చర్మాన్ని కలిగి ఉండటానికి, వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి, కొల్లాజెన్ ఏర్పడటానికి ప్రేరేపిస్తుంది.

స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ అభివృద్ధి, పనితీరు జింక్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, టెస్టోస్టెరాన్ శరీరం సంశ్లేషణకు కూడా బాధ్యత వహిస్తుంది. లైంగిక అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన హార్మోన్లు, సంతానోత్పత్తికి జింక్ చాలా అవసరం.

జింక్ మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది:

మెదడు అభివృద్ధికి, పనితీరుకు జింక్ చాలా అవసరం. ఇది న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితిని నియంత్రించడానికి, నరాల ప్రేరణల ప్రసారానికి చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది.

గుండె ,ఎముకల ఆరోగ్యాని మంచిది:

జింక్ వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. బలమైన రక్త నాళాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఎముకలను రూపొందించడానికి జింక్ కీలకమైన ఖనిజం. ఇది ఎముక పగుళ్లు,బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది.

గాయం నయం చేయడానికి:

శరీరంలో జింక్ లోపిస్తే గాయాలు త్వరగా మానవు. జింక్ కొల్లాజెన్ సంశ్లేషణలో సహాయపడుతుంది, ఇది గాయం నయం చేయడానికి అవసరమైన ప్రోటీన్‌గా పరిగణించబడుతుంది. జింక్ దెబ్బతిన్న చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది రుచి, వాసన సామర్థ్యాన్ని పదునుపెడుతుంది.

థైరాయిడ్ పనితీరును మెరుగుపరుస్తుంది:

జింక్ థైరాయిడ్ హార్మోన్లు శరీరం జీవక్రియ, మానసిక స్థితి, శక్తి స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

## హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు..

ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటోతెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

### గుండెపోటుకు కారణాలు

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్టులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

మద్యపానం: పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

ధూమపానం: పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

## కష్టమైన సరే కాస్త అలవాటు చేసుకోండి.. 'మొక్కజొన్న రొట్టె' ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



మొక్కజొన్న ఉత్తరభారతంలో చాలా ఎక్కువగా వినియోగిస్తారు. ఇది సాధారణంగా శీతాకాలంలో వినియోగిస్తారు. దీనిని గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా వినియోగిస్తారు. ఈ మొక్క జొన్న రొట్టెలో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాబట్టి దీని వినియోగం ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కార్న్ బ్రెడ్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కాలక్రమేణా బరువు తగ్గుతారు. ఈ రోటీలో టానిన్ కంటెంట్ చాలా ఎక్కువ. కాబట్టి మధుమేహాన్ని నివారిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా మొక్కజొన్న రొట్టె తీసుకోవచ్చు. దీనితో పాటు, ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఐరన్, ఫాస్ఫరస్, జింక్ , వివిధ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. అనామ్లజనకాలు సమృద్ధిగా ఉంటాయి. మొక్కజొన్న పిండి కంటి చూపుకు కూడా చాలా మంచిది. మొక్కజొన్న పిండితో చేసిన రొట్టెలో కెరోటినాయిడ్లు, విటిమిన్-ఏ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇది మన ఆరోగ్యానికి ఎంతో మంచిది. ముఖ్యంగా కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. క్యాన్సర్, రక్తహీనత నివారణలో కూడా మొక్కజొన్న సహాయపడుతుంది. ఇది గ్లూటెన్ ఫ్రీ , బరువు తగ్గడానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది, ఎందుకంటే ఇందులో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్‌లు ఉంటాయి. ఇవి విచ్ఛిన్నం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఇది బరువును సరిగ్గా నిర్వహించడంలో సహాయపడుతుంది. కొన్నిసార్లు, జ్వరం పెరిగినప్పుడు, అన్నం తినడం ఇష్టం లేక కష్టంగా ఉంటుంది. అప్పుడు మొక్కజొన్న రొట్టె ఉపయోగకరమైన ఆహారం. అలాగే, ఈ రోటీని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది.

# ఆడండి' అనే వాళ్లు బాగుంటారు.. కోట్లు గడిస్తారు.. మీరే

ఇన్‌ఫ్లూయెన్సర్స్ ముసుగులో బెట్టింగ్‌యాప్స్ ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీల బెండు తీసే పనిలో పడ్డారు..పోలీసులు. ఇప్పటికే ఒకరిద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు..మిగిలిన వారిపై కూడా ఫోకస్ పెట్టారు. చ%ఖుఎచీశీశీదీవ్ఆఅస్త్రూజూజూం%.. ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్. బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా నెటిజన్లు చేస్తున్న పోరాటం ఇది. %ఐ+ూ=ూజ% ఎండీ సజ్జనార్ కూడా బెట్టింగ్ యాప్స్‌పై ఎప్పటినుంచో సోషల్‌మీడియా వేదికగా పోరాటం చేస్తున్నారు. దీంతో బెట్టింగ్ ప్రమోషన్ చేసిన వారిలో భయం మొదలయింది.

మీకో స్టోరీ చెబుతా వినండి. స్టోరీ కాదు.. రియల్ అండ్ హారిబుల్ ఇన్సిడెంట్. ఓ డాక్టర్.. తన దగ్గరికి వచ్చే పేషెంట్లకు మత్తు మందు ఇస్తున్నాడు. జబ్బు తగ్గించుకోడానికని వస్తుంటే.. ఆ మాయదారి వైద్యుడేమో ఇంకొన్ని జబ్బులు అంటిస్తున్నాడు. డాక్టర్ ఇంజక్షన్ ఇచ్చిన తరువాతే ఆరోగ్యం పాడవడం గమనించిన ఓ పేషెంట్.. పోలీసులకు కంప్లైంట్ ఇచ్చాడు. జనరల్‌గా ఇలాంటి కేసులను అంత సీరియస్‌గా తీసుకోరనే అనుకుంటాం మనం. కాని, కూపీ లాగితే.. చాలా దారుణమైన విషయాలు తెలిశాయి. ఆ డాక్టర్ మెయిన్ టార్గెట్.. కేవలం జబ్బులు అంటించడం కాదు ఏకంగా ప్రాణాలు తీయడం అని పోలీస్ ఎంక్వైరీలో తేలింది. ఇలా ఒక్కరినే టార్గెట్ చేయలేదు. మొత్తం ముగ్గురిని టార్గెట్ చేసి.. వాళ్లకి మార్ఫిన్ ఇంజక్షన్ ఎక్కించినట్టు తేలింది. ఓ డాక్టర్ ఎందుకని కిల్లర్‌గా మారాడని ఆరా తీస్తే.. రీజన్ ఆన్‌లైన్ బెట్టింగ్ అని తెలిసే సరికి పోలీసులు, బాధితులు నోరెళ్లబెట్టారు. పైగా ఎక్కడో విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో జరగలేదీ ఇన్సిడెంట్. ఏలూరులో జరిగింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌కు బానిసై.. లక్షలకు లక్షలు అప్పులు చేసి.. వాటిని తీర్చలేక అప్పులు ఇచ్చిన వారికే ఇంజక్షన్స్ ఇచ్చి చంపేయాలనుకున్నాడు. అది.. అలా ఉంటుంది బెట్టింగ్ మాయలో పడితే.




భీమవరంలో రొయ్యల చెరువులు ఓనర్ అంటే.. ఒక ఊరునే కొనేంత స్థితిమంతుడు అని అంటుంటారు. రొయ్యల చెరువులతో బాగా సంపాదించి శభాష్ అనిపించుకున్న ఓ కుర్రాడు.. క్రికెట్ బెట్టింగ్‌కు బానిసై.. చెరువులో చేపలు ఏమైపోతున్నా పట్టించుకోకుండా రాత్రింబవళ్లు బెట్టింగ్ కాస్తూనే పోయాడు. చివరికి.. సంపాదించిందంతా పోగొట్టుకోవడమే కాదు.. అప్పులు చేసి రోడ్డున పడ్డాడు. అదే భీమవరంలో.. మరో యువకుడు ఆన్‌లైన్ జూదానికి అలవాటు పడి.. ఉన్న ఆస్తులన్నీ అమ్ముకున్నా తీరనంత అప్పుల్లోకి కూరుకుపోయాడు. చివరికి ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడింది. ఆస్తులున్నాయ్ కాబట్టి వాటిని పోగొట్టుకుని రోడ్డునపడ్డారు. మరి.. ఏ ఆస్తులూ లేకుండానే అప్పుల ఊబిలో కూరుకుపోయిన వారి పరిస్థితేంటి? ఆ అప్పుల్లోంచి బయటపడడానికి ఒకే ఒక్క నిర్ణయం తీసుకుంటున్నారు. అదే ఆత్మహత్య. చావు తప్ప మరో దారే కనిపించనంత అగాథంలో పడిపోతున్నారు.

ఒక్క తెలంగాణలోనే ఏడాదిలో వెయ్యి మంది బెట్టింగ్ యాప్ మాయలో పడి ప్రాణాలు తీసుకున్నారని కొన్ని లెక్కలు చెబుతున్నాయి. ఈలెక్కన తెలుగు రాష్ట్రాల్లో ఎంతమంది ఉండొచ్చు, దేశవ్యాప్తంగా ఇంకెంత మంది బలైపోయి ఉండొచ్చు. అసలు.. బెట్టింగ్ యాప్ అనేది ఒకటి ఉంటుందని సామాన్యులకు చేరవేస్తున్నదెవరో తెలుసా. సోకాల్డ్ యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్. నా వంట చూడండి, నా వీడియోలు లైక్ చేయండి, తమ చానెల్ సబ్‌స్క్రైబ్ చేసుకోండని యూట్యూబ్‌లో వీడియోలు పెడుతుంటారు చూశారా.. అలాంటి వాళ్లలో కొందరే ఈ ఆత్మహత్యలకు కారకులు. ఒకరకంగా వీళ్లని హంతకులు అన్నా తప్పు లేదనుకుంటా. ఇంతకీ ఇక్కడ అర్థం కాని విషయం ఏంటంటే.. ఆస్తులు పోగొట్టుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నా సరే.. ఎందుకని ఆ ఊబిలో పడిపోతున్నారు? యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లు అంతలా మాయలో పడేస్తున్నారా? బెట్టింగ్ యాప్ ద్వారా ఎగ్జాక్ట్‌గా ఎలా మోసపోతారు? లక్ష పోగొట్టుకున్న వాడు.. అంతటితో ఆపేయకుండా పాతిక లక్షలు, 50 లక్షలు అప్పు చేసి మరీ ఎలా పోగొట్టుకుంటున్నాడు? ఏం మాయ జరుగుతుంది బెట్టింగ్ యాప్స్‌లో? కంప్లీట్ అనాలసిస్ తెలుసుకుందాం%ౌ

%సే నో టూ బెట్టింగ్ యాప్స్! తెగ ట్రెండ్ అవుతోందీ హ్యాష్‌ట్యాగ్. కారణం చాలా సింపుల్. పోలీసులు ఒక్కొక్కరి తాట తీస్తుండడమే. ఇన్నాళ్లకు బయటికొచ్చి, ఇలా సారీలు చెప్పి, ఇంకెప్పుడూ చేయము అని చెప్పిన వాళ్లు ఇద్దరు ముగ్గురే అయి ఉండొచ్చు. కాని, ఇలాంటి చాలామంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు సీరియస్ వార్నింగ్స్ వెళ్లాయి పోలీసుల నుంచి. అందుకే ఈ మార్పు. యూట్యూబర్ హర్షసాయి లేటెస్ట్‌గా ఓ పోస్ట్ పెట్టాడు. ఇంకోసారి ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయబోను అంటూ దారికొచ్చాడు. ఇదే హర్షసాయి గతంలో ఏమన్నాడో తెలుసా. 'నేను కాకపోతే ఇంకొకడు ప్రమోట్ చేస్తారు, అదేదో తనే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తే ఆ వచ్చే డబ్బులతో పేదలకు సేవ చేయొచ్చు' అన్నాడు. ఒకప్పటి ఆ వీడియోను షేర్ చేసిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. 'చేసేదే తప్పు.. పైగా అదేదో సంఘ సేవ చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడు.. చూడండి' అంటూ హర్ష సాయిపై ఫైర్ అయ్యారు. అలా.. సజ్జనార్ నుంచి కామెంట్ వచ్చిందో లేదో హర్షసాయిపై కేసు నమోదైంది.

రీతూ చౌదరి సైతం 'సే నో టూ బెట్టింగ్ యాప్స్' అంటూ వీడియో రిలీజ్ చేసింది. ఓ ఏడాది క్రితం బెట్టింగ్ యాప్‌ని ప్రమోట్ చేసినందుకు ఇప్పుడు సారీ చెప్పింది. తెలిసో తెలియకో చేసిన తప్పును క్షమించాలంటూ కోరింది. టాలీవుడ్ నటి సురేఖ వాణి కూతురు సుప్రీత సైతం దారిలోకి వచ్చింది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్స్‌లో తాను కూడా ఒకరినంటూ వీడియో రిలీజ్ చేసింది. ఇప్పుడా పని చేయకపోయినా.. గతంలో ప్రమోట్ చేసినందుకు సారీ చెప్పింది. ఇక టేస్టీ తేజ అనే ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా.. రెండేళ్ల క్రితం చేసిన బెట్టింగ్ యాప్ ప్రమోషన్ వైరల్ అవుతుండడంతో.. ఇకపై అలాంటి యాప్స్ ప్రమోషన్స్ చేయబోనంటూ ప్రామిస్ చేస్తూ వీడియో రిలీజ్ చేశాడు. ఇంత మార్పుకి కారణం ఏంటో తెలుసా. యూట్యూబర్ అన్వేష్. నా అన్వేషణ పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతున్న అన్వేష్.. ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్‌తో కలిసి ఓ వీడియో చేశాడు. చాలాకాలంగా ఈ బెట్టింగ్ యాప్స్‌పై పోరాడుతున్న సజ్జనార్‌కు సపోర్ట్‌గా 'నా అన్వేషణ' యూట్యూబర్ కూడా ముందుకొచ్చాడు. కాకపోతే.. అంతకంటే ముందు మరో విషయం జరిగింది. చాలా హాట్‌టాపిక్ అయిందా విషయం కూడా.

తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన మోటోవ్లాగర్ 'భయ్యా సన్నీ యాదవ్'.. దేశవిదేశాల్లో బైక్ రైడింగ్ చేస్తూ పాపులారిటీ సంపాదించాడు. కాకపోతే.. ట్రేడింగ్, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ అడ్డగోలుగా సంపాదించాడనేది 'నా అన్వేషణ' అన్వేష్ ఆరోపణ. ఆరోపణ కాదు.. అది వాస్తవం కూడా. ఈ విషయంపై ఇద్దరి మధ్య పెద్ద మాటల యుద్ధమే నడిచింది. సరిగ్గా అదే సమయంలో.. ఐపీఎస్ సజ్జనార్‌తో వీడియోకాల్‌లో మాట్లాడారు అన్వేష్. ఈ ఇద్దరి మధ్య సన్నీ యాదవ్ ప్రస్తావన కూడా వచ్చింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై భయ్యా సన్నీ యాదవ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన క్లిప్‌ను పోస్ట్ చేసిన సజ్జనార్.. 'ఇలాంటి యూట్యూబర్స్ బతకడానికి బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయడం ఒక్కటే మార్గమట.. చూడండి ఇలాంటి వాళ్లని' అంటూ కామెంట్ చేశారు. వాళ్లు డబ్బులు సంపాదించడానికి ఇతరుల జీవితాలు నాశనం చేయాలనుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు సజ్జన్నార్. ఆ వెంటనే.. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నందుకు సూర్యాపేట జిల్లా నూతనకల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ క్షణంలోనైనా.. సన్నీ యాదవ్‌ను అరెస్ట్ చేస్తామని సూర్యాపేట డీఎస్పీ సైతం స్టేట్‌మెంట్ ఇచ్చారు.

'మా ఇష్టం.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తాం' అని విర్రవీగిన ఎవరినీ పోలీసులు వదలడం లేదు. 'లోకల్ బాయ్ నానీ' ఇందుకు మరో ఎగ్జాంపుల్. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు విశాఖ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్వయంగా ఏపీ డీజీపీ హరీష్‌కుమార్‌కు రిక్వెస్ట్ చేశారు. ఇలాంటి వాళ్లపై యాక్షన్ తీసుకోకపోతే.. ఎంతోమంది అమాయకుల ప్రాణాలు పోతాయంటూ కోరారు. ఆ వెంటనే.. లోకల్ బాయ్ నానిని అరెస్ట్ చేశారు. 'తాను చేసింది తప్పే.. ఇకపై బెట్టింగ్ యాప్‌లను ఏమాత్రం ప్రమోట్ చేయబోనంటూ ఓ వీడియో కూడా రిలీజ్ చేశాడు. ఇకముందు కూడా ఈ లిస్ట్‌లో చాలా మంది ఉండబోతున్నారు. ఈమధ్య 'నా అన్వేషణ' అన్వేష్.. బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్‌ని టార్గెట్ చేశాడు. పల్లవి ప్రశాంత్ కూడా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసి కోట్లు గడించాడనే వాదన వినిపిస్తోంది. సో.. ఈ లిస్టులో పల్లవి ప్రశాంత్ కూడా ఉండొచ్చనే డిస్కషన్ గట్టిగా వినిపిస్తోంది. ఆల్రెడీ లోకల్ బాయ్ అరెస్ట్ అయ్యాడు. సన్నీ యాదవ్ కోసం వెతుకుతున్నారు. లేటెస్ట్‌గా హర్ష సాయిపై కేసు రిజిస్టర్ అయింది. వీరితో పాటు యాంకర్ శ్యామల, విష్ణు ప్రియ, సుప్రీత, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, రీతు చౌదరి, టేస్టీ తేజ.. ఇలా 11మంది యాక్టర్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లపై పంజాగుట్ట కేసులు నమోదుచేశారు పంజాగుట్ట పోలీసులు.

ఆల్ ఆఫ్ సడెన్.. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు వీడియోలు చేసి మరీ సారీ ఎందుకు చెప్పారా అని అందరూ అనుకున్నారు. కారణం.. తమపై కేసులు నమోదవుతాయని తెలిసింది కాబోలు. అందుకే, గతంలో తప్పు చేశాం, ఇకపై తప్పు చేయబోం అంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు.

తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన కారణంగా.. చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారు. లక్షలు అప్పు చేసి ఆస్తులు అమ్ముకున్నారు. అప్పులు తీర్చలేక ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి. మరి.. ఆ తప్పుకు శిక్ష వేయొద్దా..! ఒకప్పుడు.. 'నా మాట నమ్మండి.. బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టండి' అని చెప్పింది వీళ్లే కదా. వీళ్ల వల్లే కదా ఆత్మహత్య చేసుకుంది. మరి.. సారీ చెప్పేయగానే అలాంటి వాళ్లని వదిలేయాలా? అసలు.. బెట్టింగ్ యాప్స్ మాయలో పడడానికి వీళ్లెలా కారణమవుతున్నారు? ఒక్కసారి యాప్ వాడాక.. ఎలా ట్రాప్‌లోకి దించుతున్నారు.

అదృష్టమో, వాళ్లు పడ్డ కష్టమో.. సోషల్ మీడియాలో వీడియోలు చేస్తూ కొందరు సెలబ్రిటీలు అయ్యారు. ఇంకొందరు సెలబ్రిటీలు.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారిపోయారు. లక్షల్లో సబ్‌స్క్రైబర్లు ఉండే సరికి.. వాళ్లేం చెప్పినా కరెక్టే అనే మాయలో పడిపోతుంటారు సామాన్యులు. కొందరు సినిమా హీరోలు, క్రికెటర్లు, టీవీ సీరియల్స్‌లో ఫేమస్ అయినవాళ్లు, టీవీల్లో కనిపించే వాళ్లు.. వీళ్లందరూ చెప్పేది నిజమే అనే భ్రమలో ఉంటారు చాలామంది. సరిగ్గా దీన్నే క్యాష్ చేసుకుంటాయి కొన్ని ఇల్లీగల్ యాప్స్. 'ఒక్కసారి మా యాప్‌ని ప్రమోట్ చేయండి' అని ఓ ఒప్పందం చేసుకుంటాయి. అలా ఒక్కసారి బెట్టింగ్ యాప్‌ని ప్రమోట్ చేసినందుకు ఎంతిస్తారో తెలుసా. హర్షసాయి మాటల్లో చెప్పాలంటే.. ఏడాదికి వంద కోట్ల నుంచి 500 కోట్ల రూపాయల వరకు ఆఫర్ చేశారట. అందుకే.. 'అంత డబ్బు ఎందుకు పోగొట్టుకోవాలి, ఆ ప్రమోషనేదో తానే చేస్తున్నా' అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. బెట్టింగ్ యాప్‌లపై నిషేధం ఉందని తెలిసినా.. ఎందుకని ప్రమోట్ చేస్తారంటే.. ఆ యాప్ నిర్వాహకులు ఇచ్చే కోట్ల రూపాయల వల్లే. హర్ష సాయి ఎంతోమంది పేదలకు సాయం చేశాడని చెబుతుంటారు. మరి.. ఆ డబ్బంతా ఎక్కడిది? కొందరు నోట్ల కట్టలు రోడ్లపై విసిరేస్తూ ఫేమస్ అయ్యారు. ఆ డబ్బంతా ఎక్కడిది? ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పంపించే నోట్ల కట్టలే. ఆ డబ్బు తీసుకుని.. తాము చాలా మంచోళ్లం అని కలరింగ్ ఇస్తాడు. అలా నమ్మిన సబ్‌స్క్రైబర్లు.. ఇన్‌ఫ్లుయెన్సర్లు ఏం చెబితే అది చేస్తారు. అలా.. వాళ్లు చెప్పారనే బెట్టింగ్ యాప్స్‌ని డౌన్‌లోడ్ చేసుకుని నిలువునా మోసపోయిన వాళ్లు కోకొల్లలు.

ఇలాంటి వాళ్లు నాలుగు రకాలుగా జనాల్ని మోసం చేస్తున్నారు. ఒకటి ఫేక్ ప్రమోషన్స్. పెద్ద మొత్తంలో డబ్బు చూపించి, ఇదంతా ఫలానా బెట్టింగ్ యాప్‌లో సంపాదించానని చెబుతుంటారు. రెండోది.. సక్సెస్ స్టోరీలు. ఓ బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టానని, లక్షలు గెలిచానని, మీరు కూడా పెట్టండి అంటూ ఊరిస్తారు. ఇక మూడోది లింక్ మాయాజాలం. ఇన్‌ఫ్ల్యూయన్సర్లు ఓ పోస్ట్ పెడతారు. దాని కింద లింక్ పెట్టి క్లిక్ చేసి జాయిన్ అవ్వమంటారు. ఇలా చేస్తే ఒక్కోసారి మన ఫోన్ హ్యాక్ కూడా అవుతుంది. నాలుగోది.. ఫేక్ గ్యారెంటీ. మీకు బెట్టింగ్ గేమ్స్ ఆడే అనుభవం లేదా, డబ్బులు పోతాయని భయపడుతున్నారా.. మరేం టెన్షన్ లేదు, నాతో కలిసి ఆడండి, మీ డబ్బు ఎక్కడికీ పోదు, వందశాతం గెలుపు గ్యారెంటీ అంటూ ఊరిస్తారు. దీనికి కొంత సబ్‌స్క్రిప్షన్ ఫీజు కూడా తీసుకుంటారు. కాని, ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్‌ను ఎలా ప్రచారం చేసినా అది నేరమే.

సాధారణంగా ఇలాంటి బెట్టింగ్ యాప్స్ సామాన్యులకు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలీవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలనే వివరాలేవీ తెలీవు. కాని, ఆ వివరాలన్నీ అరటిపండు ఒలిచినట్టు చెబుతున్నది ఈ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, సెలబ్రిటీలే. డబ్బులకు కక్కుర్తి పడి, బెట్టింగ్‌ల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిసీ.. జీవితాలతో చెలగాటమాడుతున్నారు. బెట్టింగ్ యాప్స్ ద్వారా తమకు లక్షలు, కోట్లు వచ్చాయ్.. మీరూ ఆడండి, కోటీశ్వరులు అవండి అని ప్రచారం చేస్తున్నారు. ఈజీ మనీకి అలవాటు పడ్డ యువకులు.. బెట్టింగ్‌లకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మరొకొందరైతే.. సొంత ఇంట్లోనే దొంగతనం చేస్తున్నారు. అదీ చాలక.. హత్యల వరకు వెళ్తున్నారు.

ఒక్కటి మాత్రం నిజం. బెట్టింగ్ యాప్స్ వల్ల డబ్బులు సంపాదించిన వాడు ఒక్కడంటే ఒక్కడు కూడా లేడు. తాము బాగా సంపాదించామని ఎవరైనా చెబితే.. చెవిలో పూలు పెడుతున్నట్టే. అలా ఎలా చెప్పాల్సి వస్తోందంటే.. బెట్టింగ్ యాప్స్‌లో చాలా వరకు ఫేక్ గేమ్ యాప్స్ ఉంటాయి. ఏ ఒక్కడూ డబ్బులు గెలుచుకోలేని విధంగా యాప్‌ను ముందే ప్రోగ్రామ్ చేసి పెడతారు. సో.. ఏ ఒక్కరూ గెలిచే ఛాన్సే ఉండదు. మరి.. ఒక్కసారంటే మోసపోతారు. పదే పదే ఎందుకని మోసపోతుంటారు? ఇక్కడే మరో లాజిక్ నడుస్తుంది. ఫస్ట్‌టైమ్ వెయ్యి రూపాయలు పెట్టిన వాడికి 10వేలు గెలిచినట్టు చూపిస్తాడు. అలాగని వెంటనే ఆ 10వేలు ఇవ్వడు. మరో గేమ్‌కు ఉసిగొల్పుతాడు. 'అదేం వద్దు.. ఆ 10వేలు చాలు' అనుకుంటే కుదరదు. సో, మరో గేమ్ ఆడేందుకు బోనస్ కట్టమంటాడు. ఎలాగూ 10వేలు గెలిచాం కదా.. పోతే వెయ్యి రూపాయలే కదా అని డిపాజిట్ చేస్తారు. అలా.. మభ్యపెట్టి డిపాజిట్ కట్టించుకుంటారు, గెలిచినట్టు చూపిస్తూనే ఉంటారు. గెలిచిన అమౌంట్ పక్కన కనిపిస్తూనే ఉంటుంది. తీరా ఆ అమౌంట్ తీసుకుందాం అనుకునే సరికి.. యాప్ స్లో అవుతుంది. ఎంతసేపైనా ఆ యాప్‌లో ట్రాన్సాక్షన్ ముందుకెళ్లదు. సో, అప్పటికే లక్షలకు లక్షలు పెట్టి ఉంటారు కాబట్టి.. ఇక ఆ అమౌంట్ ఎప్పటికీ తిరిగి రాదు. ఈ బెట్టింగ్ యాప్స్‌లో ఎన్నో రకాలున్నాయ్. అవన్నీ డబ్బులు దోచుకునేవే. షట్ డౌన్ ఛీటింగ్ అనే మరో రకమైన మోసం ఉంది. యాప్ ఓపెన్ చేశాక.. మినిమమ్ అమౌంట్ డిపాజిట్ చేయమని అడుగుతారు. ఒక్కసారి డిపాజిట్ చేశాక.. ఇక ఆ యాప్ పనిచేయదు. ఇంకోరకమైన మోసం కూడా జరుగుతుంది. యాప్‌లో లాగిన్ అవ్వాలంటే.. మన ఫోన్ డేటాను వాడి చేతిలో పెట్టాలి. ఆ డిటైల్స్‌తో బ్యాంక్ అకౌంట్లను సైతం హ్యాక్ చేస్తారు. సరే.. డబ్బు పోతే పోయింది ఇకనైనా ఆ జోలికి పోకుండా ఉందాం అనుకునే వాళ్లుంటారు. వాళ్లలో కొంతమంది ఆత్మహత్యకు పాల్పడుతుంటారు. కారణం.. బెదిరింపులు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కి అలవాటైన రెగ్యులర్ కస్టమర్లకు అప్పులు కూడా ఇస్తుంటారు. అలా.. లక్షలకు లక్షలు అప్పు చేయిస్తారు. తీరా ఆ అప్పు తీర్చకపోతే.. గంటల్లోనే ఇంటి మీదకి మనుషులను పంపిస్తారు. ఇంటా బయటా పరువు తీస్తాం, చంపేస్తాం, కుటుంబాన్ని నాశనం చేస్తాం అంటూ బెదిరిస్తారు. అలాంటి పరిస్థితుల్లో పోలీసులకు కంప్లైంట్ చేయాలనే విచక్షణా జ్ఞానం పనిచేయక.. ఆత్మహత్య చేసుకుంటుంటారు. ఇంట్లో తెలిస్తే పరువు పోతుందని, తల్లిదండ్రులకు అగౌరవం అని ప్రాణాలు తీసుకుంటుంటారు.

ఒకప్పుడు పేకాట.. కుటుంబాల్ని నాశనం చేసింది. ఇప్పుడు స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్ జూదం చేతిలోకే వచ్చేసింది. డ్రగ్స్‌కు బానిసైతే నాశనమయ్యేది ఆ ఒక్కడే. కాని, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైతే కుటుంబాలకు కుటుంబాలే నాశనమవుతాయి. గతేడాది అక్టోబర్‌లో బోధన్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. తాను మాయలో పడడమే కాకుండా.. తల్లిదండ్రులతోనూ అప్పులు చేయించాడు. చివరికి తల్లిదండ్రులతో కలిసి తాను కూడా ఉరేసుకొని చనిపోయాడు. వరంగల్‌లో బీటెక్ సెకండ్ ఇయర్ చదివే ఓ స్టూడెంట్.. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి తన కుటుంబ స్థాయికి మించి అప్పులు చేశాడు. తల్లిదండ్రులకు మొహం చూపించలేక ఆత్మహత్య చేసుకున్నాడు.

మరి.. ఈ బెట్టింగ్ యాప్స్‌ను నిషేధించలేమా? ఒకరకంగా వీటిని నియంత్రించడం కష్టతరమే. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్-1867 ప్రకారం ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ చాలా ప్రాంతాల్లో చట్టవిరుద్ధం. కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ బెట్టింగ్ యాప్స్‌ను పూర్తిగా నిషేధించాయి. కాకపోతే, కొన్ని యాప్‌లు విదేశీ లైసెన్స్ ద్వారా మనదేశంలో పని చేస్తున్నాయి. వీటిని నియంత్రించడం అసాధ్యం. సో, మన చేతిలో ఉన్నదల్లా.. వాటికి దూరంగా ఉండడమే. బెట్టింగ్ యాప్స్‌తో డబ్బులు సంపాదించిన వాడు ఒక్కడూ లేడనే విషయాన్ని తెలుసుకోవడమే. ఇంతకు మించి చేసేదేం లేదు.

# అలాంటి వారు క్రెడిట్ కార్డులు తీసుకుంటే

# కుప్పలుగా అప్పులు.. నిపుణులు చెప్పే మాటలు వింటే షాక్..!

బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా వివిధ సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా చాలా బ్యాంకులు ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డుల వినియోగం చాలా పెరిగింది. చాలా మంది చిన్న చిన్న అవసరాలకు ఇతరులపై ఆధారపడే బదులు క్రెడిట్ కార్డులు తీసుకోవడమే ఉత్తమం అని భావిస్తున్నారు. ఇప్పుడు చిన్న అవసరాలకే అని తీసుకునే క్రెడిట్ కార్డు భవిష్యత్‌లో అప్పుల ఊబిలో కూరుకునేలా చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

%ప్రస్తుత రోజుల్లో క్రెడిట్ కార్డు తీసుకోవడం సర్వసాధారణమైపోయింది. బ్యాంకులు కూడా వినియోగదారులను పెంచుకునేందుకు ప్రత్యేక ఆఫర్లను ఇస్తూ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. ముఖ్యంగా లైఫ్ టైమ్ ఫ్రీ క్రెడిట్ కార్డుల జోరు భారీగా పెరిగింది. ఉద్యోగస్తులను లక్ష్యంగా చేసుకుని ఈ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. అయితే ఫైనాన్షియల్ డిసిప్లేన్ లేని వారు ఇలా క్రెడిట్ కార్డులను తీసుకుంటే అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కొన్ని లక్షణాలు ఉన్న వారు క్రెడిట్ కార్డులను తీసుకుంటే చాలా ఇబ్బందిపడతారని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి లక్షణాలు ఉన్న వారు క్రెడిట్ కార్డులు తీసుకోకూడదో? ఓ సారి చూద్దాం.

కొంతమందికి తాము చూసే ప్రతిదాన్ని కొనాలని అనిపిస్తుంది. ముఖ్యంగా బయటకు వెళ్తే చాలు ఏదైనా వస్తువు కొనకుండా ఇంటికి రాలేదు. దీనిని ఇంగ్లీషులో "ఇంపల్సివ్ షాపింగ్" అని పిలుస్తారు. ఈ తరహా లక్షణాలు ఉన్న వారు క్రెడిట్ కార్డుల తీసుకుంటే అవసరం ఉన్నా.. లేకపోయినా అధికంగా కొనుగోళ్లు చేసి అప్పుల పాలయ్యే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈఎంఐకొంతమంది రుణాలు, గ్రూప్ రుణాలు, వ్యక్తిగత రుణాలు తీసుకుంటూ ఉంటారు. అందువల్ల క్రమం తప్పకుండా ఆయా రుణాలకు సంబంధించి ఈఎంఐలు చెల్లిస్తూ ఉంటారు. ఇలాంటి వారు కూడా క్రెడిట్ కార్డుల తీసుకునే సమయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఏదైనా వస్తువు కొనుగోలు చేయాలంటే ఉత్సాహంగానే ఉంటుంది కానీ




బిల్లు కట్టినప్పుడు మాత్రమే కష్టం తెలుస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

కొంతమంది క్రెడిట్ కార్డులో కనీస చెల్లింపు చేస్తే సరిపోతుందని అనుకుంటారు. ఇది అతి పెద్ద తప్పు. ఎందుకంటే మిగిలిన బ్యాలెన్స్ వడ్డీని పెంచుతూనే ఉంటుంది. ఉదాహరణకు మీరు రూ.10 వేలు ఖర్చు పెట్టి ఆరు నెలల పాటు మినిమమ్ బ్యాలెన్స్ మాత్రమే చెల్లిస్తే అప్పు రూ. 15,000 అవుతుంది.

అప్పు మీద అప్పు

ఇప్పటికే 4 లేదా 5 అప్పులు ఉన్నవారు క్రెడిట్ కార్డు తీసుకోవాలా? వద్దా? అని జాగ్రత్తగా ఆలోచించాలి. మీ జీతం మీద మాత్రమే ఆధారపడితే అప్పులు పెరిగినప్పుడు సమస్యగా మారవచ్చు.

# ఎగిరే జింక - 3



41 ( కాశీ మజిలీ కథలు ) ఎ జరిగిన కథ : యువరాజు కందర్పుడు ఎగిరే జింకను ఎక్కి, ఒకసారి హిమాలయాలకు ఆవలి దేశానికి వెళ్లాడు. చావుతప్పి కన్నులొట్టపోయిన చందంగా.. చివరి నిమిషంలో మరణదండన నుంచి తప్పించుకున్నాడు. అక్కడినుంచి తిరిగివస్తూ మహారాష్ట్ర దేశపు యువరాణి మనోరమను చూశాడు. ఆమె నిద్రపోతుండగా ఆమె ఒంటిపై గంధపు పూతలు పూసి, ఆమెను తికమక పెట్టాడు.

మనోరమ ఆదమరిచి నిద్రపోతున్నది. ఆమెకు సమీపంలోనే నేలపైన చెలికత్తెలు నిద్రిస్తున్నారు. ఏమాత్రం సవ్వడి కాకుండా కందర్పుడు గదిలో ప్రవేశించాడు. మనోరమ చెంతకు చేరి, ముందురోజు రాత్రిలాగే కొంతసేపు ఆమె ఒంటిపై గంధపు పూతలు పూశాడు. పక్కనే ఒక తాంబూలం సిద్ధంచేసి ఉండటం చూసి.. అబ్బురపడుతూనే నోట పెట్టుకున్నాడు. 'ఓహో! ఈ తాంబూలంలో కస్తూరికంటే కర్పూరం ఎక్కువగా ఉంది. ఇది మగవాళ్లు వేసుకోదగినది. బహుశా దీన్ని నా కోసమే ఇక్కడ పెట్టి ఉంటారు' అనుకున్నాడు. కొద్దిసేపు నమిలిన తరువాత మనోరమ బుగ్గ మీద.. తాంబూల రసంతో ఒక పువ్వు బొమ్మ గీశాడు.అనంతరం తన పేరు చెక్కి ఉన్న ఉంగరాన్ని మనోరమ వేలికి ధరింపజేసి, ఆమె ఉంగరాన్ని తాను గ్రహించాడు. మనోరమతో కలిసి తాను విహరిస్తున్నట్లుగా ముందే గీసి ఉంచిన చిత్రపటాన్ని ఆమె తలగడ పక్కనే పెట్టేసి, అక్కడినుంచి నిష్క్రమించాడు.అంతలో తెల్లవారింది. యువరాణి మందిరం కోలాహలంగా మారింది. చెలికత్తెలందరూ చేరి, మనోరమను ఆట పట్టించసాగారు. బుగ్గపై పూసిన తాంబూల రసాన్ని, ఒంటిపై వేసిన చందన ముద్రలను, వేలికి పెట్టిన ఉంగరాన్ని పరిశీలిస్తూ రకరకాల వ్యాఖ్యలు చేశారు. కొంతసేపటికి దిండుపక్కనే ఉంచిన కందర్పుని బొమ్మను చెలికత్తె మధులిక ముందుగా గమనించింది."ఇతడెవరో నిజంగా దివ్యపురుషుడే. మనుషులలో ఇంతటి అందగాడు ఉంటాడంటే నేను నమ్మను" అన్నది మధులిక.

"మన యువరాణికి మాత్రం ఏం తక్కువ?! ఆయనకు సరిజోడీగానే ఉంది కదా!" అన్నది మరో చెలికత్తె.వారి మాటలతో మనోరమ సిగ్గుల మొగ్గయింది."సరే.. ఈవేళైనా మెలకువగా ఉండి, ఆ మన్మథుల వారిని పట్టుకోవాలి. పగటిపూట కాస్త ఎక్కువ నిద్రపో!" అని సలహా ఇచ్చింది మధులిక.ఆ రాత్రికి కావాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మధులిక ఆజ్ఞ ప్రకారం ఆవేళ రాత్రి మందిరంలో మిగిలిన వాళ్లెవరూ లేరు. యువరాణి మనోరమ తన హంసతూలికా తల్పంపై నిద్ర నటిస్తున్నది. దూరంగా తెరలమాటున మధులిక వేచి ఉన్నది. సరిగ్గా నాలుగు జాముల రాత్రివేళకు గవాక్షం నుంచి తన ఎగిరే జింకతో సరాసరిగా మందిరంలోకి వచ్చి వాలాడు కందర్పుడు. మనోరమ తల్పంపై కూర్చుని, ఆమె అందాన్ని చూస్తూ కొద్దిసేపు ఆనందించాడు. ఆ తరువాత యథాప్రకారం చందనపు గిన్నెను అందుకుని, ఆమె మేనికి పూత పూయబోయాడు.మనోరమ చటుక్కున చేయి పట్టుకుని.. "మధులికా! దొంగ దొరికాడు" అన్నది. వెంటనే మధులిక వచ్చింది. కందర్పుడు కొద్దిగా వెనక్కు తగ్గాడు. మధులిక అతనికి నమస్కరించి..

"అయ్యా! మీరెవరు?! మీది ఏ దేశం?! ఇక్కడికెలా వచ్చారు?" అని సౌమ్యంగా ప్రశ్నించబోయింది. కానీ, మనోరమ మాత్రం కోపం నటించింది.

"ఈ సాహసం ఏమిటో కనుక్కో! నిజం చెప్పకపోతే బంధించి చెరసాలలో పెడతామని చెప్పు" అన్నది.

ఆమె మనోభావాలను పసిగట్టి మధులిక..

"అయ్యా! మీ వేషధారణను బట్టి గుణశీల గౌరవాలు కలిగిన వారని అర్థమవుతున్నది. కానీ, ఎదంటి వారి మనోగతం తెలియకుండా ఇలా చేయవచ్చా?! మూడురోజుల నుంచి మీరు చేసిన పనులతో నిద్ర చెడగొట్టుకుని, మా చెలి ఎంత విరహ బాధను.. కాదు కాదు! మనోవేదనను అనుభవిస్తున్నదో తెలుసా?!" అని కళ్లు పెద్దవి చేసి అడిగింది.అందుకు కందర్పుడు అంతే మాటకారితనంతో.. "కామినీ! నేనేం చేయగలను? మన్మథుని శాసనాన్ని ఉల్లంఘించడం ఎంతవారికైనా సాధ్యం కాదు కదా! అయినా నీ సఖురాలికి ఇంత సౌందర్యమేల ఉండవలె? ఉన్నది పో.. ఆ సౌందర్యంతో నా మనసును దోచుకోవడం తగునా?! తప్పు మీ వద్ద పెట్టుకుని నన్ను నిందించడం న్యాయమేనా?!" అని ప్రశ్నించాడు.

ఆ మాటలు విని మనోరమ, మధులిక ఇద్దరూ పెదవులు బిగపట్టి కళ్లతోనే నవ్వుకున్నారు."మంచి తప్పే పట్టుకున్నారు. ముందు మీరెవరో చెప్పండి?" అని మళ్లీ గద్దించింది మధులిక.కందర్పుడు తన వృత్తాంతమంతా ఆమెకు వివరించి చెప్పాడు. మనోరమ తన హృదయాన్ని దోచుకున్న విధానాన్ని రసికత ఉట్టిపడేలా వర్ణించి చెబుతుంటే.. ఆమెకు విపరీతమైన సిగ్గు ముంచుకొచ్చింది. దూరంగా వెళ్లి, ఒక తెరమాటున నిలుచుండిపోయింది. అప్పుడు మధులిక.. "సఖీ! సిగ్గు పడతావెందుకు?! పాపం ఆయన దాచిపెట్టకుండా తన కథనంతా చెప్పాడు కదా! చేసిన తప్పునకు ఏ శిక్ష వేయాలో చెప్పు" అన్నది."తప్పు ఒప్పుకొన్నవారిని కాపాడటం మంచివాళ్ల లక్షణం" అన్నాడు కందర్పుడు.

"కుదరదు! తమరు చేసింది క్షమించే తప్పు కాదు. రాజపుత్రీ! నేనొక్కమాట చెబుతా విను. ఏ తప్పులు చేసి వీరు మిమ్మల్ని బాధించారో.. వాటినే మీరు కూడా వీరిపట్ల చేయడం ఈ నేరానికి తగిన శిక్ష" అంటూ చందనపు గిన్నెను మనోరమ చేతికి అందించింది.కందర్పుణ్ని మంచంపై కూర్చోబెట్టి, అతడి మేనికి చందనసేవ చేసింది మనోరమ. పూలమాలను మెడలో వేసి నమస్కరించింది. మధులిక మరో పూలమాలను కందర్పునికి అందించింది. దానిని అతడు మనోరమ మెడలో వేశాడు. అలా వారిద్దరి గాంధర్వ వివాహానికి సాక్ష్యంగా నిలిచిన మధులిక ఆ తరువాత అక్కడినుంచి తొలగిపోయింది. ఆ రేయి ఆ జంట ముచ్చట్లలో మన్మథుడు కృతార్థుడయ్యాడు.తెల్లవారిన తరువాత మధులిక వచ్చేసరికి ఇద్దరూ గాఢనిద్రలో ఉన్నారు. అప్పుడే చెలికత్తెలందరూ యువరాణి మందిరానికి వస్తున్నారు. వారిని ఆపడం ఎలాగో తోచక.."యువరాణీ వారికి అస్వస్థతగా ఉంది. ఈవేళ మీకందరికీ సెలవిచ్చారు" అని చెప్పింది మధులిక.ఆ వార్త ఎలాగో మహారాణికి తెలిసింది. ఆమె పరుగు పరుగున కూతురిని చూడటానికి వచ్చింది. మహారాణి రాక ముందుగా తెలుసుకున్న మధులిక యువరాణిని నిద్రలేపింది. ఆమె తడబడుతూ నిద్రలేచి, తల్లికి ఎదురువెళ్లింది. తనకు తేలికగానే ఉన్నదని, రాత్రి సరిగా నిద్రపట్టకపోవడం వల్ల కొంచెం ఎక్కువసేపు నిద్రపోయానని సమయోచితంగా చెప్పి.. తల్లిని వెనక్కు పంపేసింది మనోరమ.కందర్పుణ్ని నిద్రలేపి, రహస్యంగా జలకాలాడించి.. మధుర పదార్థాలతో భోజనం పెట్టింది. ఆనాటి నుంచి ఆరుమాసాల పాటు ప్రతిరాత్రీ కందర్పుడు రహస్యంగా యువరాణి మందిరానికి రాకపోకలు సాగించాడు. ఎవరో అపరిచితుని వల్ల యువరాణి గర్భవతి అయిందనే వార్త అంతఃపురం అంతా వ్యాపించింది. ఆ వార్త వినగానే మహారాజు వీరసేనుడు ఆగ్రహోదగ్రుడు అయ్యాడు. అతికష్టం మీద మహారాణి ఆయన కోపాన్ని నిలువరించింది.

"ఇందులో నిజం ఉండకపోవచ్చు. శత్రువులెవరైనా కక్షకొద్దీ ఇలాంటి నీలివార్తలు వ్యాప్తి చేస్తూ ఉండవచ్చు. అమ్మాయిని నేను కనుక్కుంటాను" అన్నది మహారాణి.

"వద్దు! నేను చెప్పినట్లు చేయి" అంటూ వీరసేనుడు ఆమెకొక సలహా చెప్పాడు. దాని ప్రకారం బంగారపు రేకులు తెచ్చి, నువ్వుగింజలంత పరిమాణంలోకి చితక కొట్టించింది మహారాణి. వాటిని యువరాణి మనోరమ ఒంటికి పూసుకునే చందనంలో కలిపించింది. ఆ రహస్యాన్ని మనోరమ కానీ, కందర్పుడు కానీ గుర్తించలేదు. ఆ రాత్రంతా యువరాణితో గడిపిన కందర్పుడు తెల్లవారకముందే అక్కడినుంచి నిష్క్రమించాడు. రాజధాని నగరానికి పొలిమేర వరకు తన జింకపై ఎగిరి వెళ్లాడు. ఒక చెరువు గట్టున దిగి, దంతధావనం చేసుకోసాగాడు.అతను ఆకాశంలో ఎగురుతున్నప్పుడే, ఎండలో మెరిసే బంగారపు రేకుల ఆనవాళ్లను రాజభటులు గుర్తించారు. తెలివిగా అతణ్ని అనుసరించి వెళ్లి, చుట్టుముట్టారు. కానీ, బంధించేలోగా కందర్పుడు ఒడుపుగా ఎగిరిపోయాడు. చేసేదేమీ లేక విషయాన్ని మహారాజుతో విన్నవించుకున్నారు భటులు. నేరస్థుడు పట్టుబడక పోయినా, నేరం జరుగుతున్న సంగతి రూఢి అయింది. దాంతో రాజదంపతులు యువరాణిని తమ మందిరంలోనే కట్టడి చేశారు.'త్వరలోనే వచ్చి కలుసుకుంటాను' అని మధులిక ద్వారా కందర్పుడు సందేశం పంపాడు. ఆ దేశం నుంచి నేరుగా కుంభకోణానికి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులతో తన వృత్తాంతమంతా వివరంగా చెప్పాడు. కందర్పుడు మనోరమ గాంధర్వ వివాహానికి పెద్దల మద్దతు లభించింది. తొలినాటి ప్రేయసి అయిన సుభద్రను కందర్పుడు రెండోభార్యగా స్వీకరించాడు. మణివర్మ నుంచి ఎగిరే జింకను పెళ్లికానుకగా పొందాడు. మనోరమ చక్కని పిల్లవాణ్ని కన్నది. అతనికి నాగదత్తుడు అని పేరుపెట్టారు. కందర్పునికి పట్టాభిషేకం జరిగింది.కొంతకాలం తరువాత.. మళ్లీ ఎగిరేజింక సాయంతో దేశవిదేశాలు చుట్టిరావాలనే కోరిక కందర్పునిలో మొగ్గ తొడిగింది. మొదట్లో రాత్రిపూట మాత్రమే తన దేశాన్నంతా చూసుకుని, తెల్లవారేసరికి వచ్చేసేవాడు. ఆ తరువాత మెల్లిగా వారం, పదిరోజులపాటు ఇతర దేశాలకు కూడా యాత్రలు చేయడం మొదలుపెట్టాడు. కుంభకోణానికి నాలుగు దిక్కుల్లోనూ భరతఖండంలోని అన్ని దేశాల విశేషాలు కందర్పుడు తెలుసుకోగలిగేవాడు. ఆయా దేశాల్లోని మంచిని గ్రహించి, వాటిని తన పాలనకు ఉపయోగించుకునేవాడు. అలా రాజ్యక్షేమం, దేశాటన చేయాలనే కందర్పుని కోరిక ఒకేసారి నెరవేరుతూ ఉండేవి.కందర్పుడు ఒకనాడు ఎగిరే జింకతో గుర్తుతెలియని రాజ్యంలో దిగాడు. నగరంలోని వింతలన్నీ చూసుకుంటూ నడుస్తూ, అనుకోకుండా వేశ్యావాటికలోకి వెళ్లాడు. అక్కడ ఒక తగాదా కందర్పుని దృష్టిని ఆకర్షించింది. ఒక వేశ్యమాతను ఒక విటుడు బతిమాలుకుంటున్నాడు. ఆమేమో వాణ్ని ఛీ కొడుతూ, అసహ్యకరంగా తిడుతున్నది. "ఏరా దరిద్రచూడామణీ! మళ్లీ వచ్చావూ? ఎన్నిసార్లు తోలినా కుక్కలా తోకాడించుకుంటూ మళ్లీ మా గుమ్మంలోకే వస్తావేం?!" అంటున్నది."ఒక్కసారి విద్యావతిని పలకరించి పోతాను" అని బతిమాలుకుంటూ లోపలికి వెళ్లాలని ప్రయత్నించాడా రసికుడు. వాణ్ని మెడబట్టి వీధిలోకి తోస్తూ..

"నక్క ఎక్కడ? నాకలోకం ఎక్కడ? విద్యావతి నీలాంటి దరిద్రుల ముఖమైనా చూడదు. పో ఇంటికి పో" అని తలుపేసుకుంది వేశ్యమాత."ఇంకా ఇల్లెక్కడుంది వల్లకాడు!? ఏట్లోకి పోవాల్సిందే!" అని గొణుక్కున్నాడు రసికుడు.కందర్పునికి అతనిపై జాలి కలిగింది.

"మిత్రమా! ఏం జరిగింది?" అంటూ ఆరా తీశాడు.అతడు అక్కడికి దగ్గరిలోని ఒక జనపదానికి అధికారి. ఒకనాడు దేవాలయంలో నాట్యం చేస్తుండగా విద్యావతిని చూసి, మనసు పారేసుకున్నాడు. తనకు కన్నెరికం చేయమని వేశ్యమాత అయిన రత్నావతిని బతిమాలుకున్నాడు. అలాగే చేస్తానని మాటిచ్చి, రోజూ ఇంటిచుట్టూ తిప్పించుకుంది. క్రమంగా ఆస్తిపాస్తులు, వస్తువాహనాలు లాగేసింది. కానీ, ఎన్నడూ విద్యావతి ముఖమైనా చూడనివ్వలేదు. తానామె కాలివేలైనా ముట్టుకుని ఎరగడు. తీరాచేసి ఇప్పుడేమో ఇంట్లోకి కూడా రానివ్వడం లేదు.

"దీనిమూలంగా దరిద్రుడినై చెడిపోయాను. మీరైనా కాస్త బుద్ధిచెప్పి పుణ్యం కట్టుకోండి!" అని కోరాడతను.

కందర్పుడు అతణ్ని ఓదార్చి.. "వేశ్యలు ఎంతకైనా తగినవారు. ఎంతటి పాపానికైనా ఒడిగడుతారు. వాళ్లనేం చేసినా పాపం లేదు. సరే! నేనామెకు బుద్ధి చెబుతాను. కొద్దిరోజులు ఓపిక పట్టు. నీ డబ్బంతా ముక్కుపిండి వసూలు చేస్తాను" అన్నాడు.అతడు నమస్కరించి వెళ్లిపోయాడు. ఆ తరువాత కందర్పుడు నగరంలోని ఒక కళాకారుని ఇంటికి వెళ్లాడు. తన జింకకు రంగు మార్చి, గరుత్మంతునిలా రెక్కలు కుట్టించాడు. శంఖు చక్రాలు, పద్మం, గద తయారు చేయించుకున్నాడు. ఒంటినిండా తిరునామాలు దిద్దుకుని అచ్చంగా విష్ణుమూర్తిలా వేషం వేసుకున్నాడు. రెండుజాముల రాత్రివేళ జింకను పూరించి.. విద్యావతి శయన మందిరపు కిటికీ వద్ద ఆకాశంలో ఎగర సాగాడు.

# స్నేహం విలువ

మంగాపురంలో ఉండే శశి, లోకేష్, వివేక్, పవన్, ప్రసన్న ఐదుగురూ బాగా కలిసి తిరిగేవాళ్ళు. అందరూ కలిసే ఉంటారుబీ కలిసి తింటారుబీ కలిసి పని చేస్తుంటారుబీ కలిసి ఆడుకుంటారుబీ అందరి వయసూ ఇరవై సంవత్సరాలలోపే వుంటుంది.

అయితే వీళ్లలో ప్రసన్న మటుకు కొంచెం వేరుగా ఉండేవాడు. మిగతా నలుగురితోటే అని కాదుబీ అందరితోటీ అతను కొంత ఎడంగా ఉండేవాడు. మిగతావాళ్లంతా సహజంగా, మనస్ఫూర్తిగా కలిస్తే, ఇతను మటుకు తనదంటూ కొంత గిరి గీసుకున్నట్లు ప్రవర్తించేవాడు. మిగతా నలుగురి మధ్యా డబ్బుల లావాదేవీలు బాగా నడిచేవి. ఒకే వయసులోని యువకులు కావటంతో అందరూ డబ్బు సాయాలు బాగా చేసుకునేవాళ్ళు. కానీ ప్రసన్న మాత్రం తన సొంతం తను చూసుకునేవాడు. వేరే ఎవరికీ ఏమాత్రం సాయం చేసేవాడు కాదు. "డబ్బు విషయంలో వేరే ఎవ్వరినీ నమ్మకూడదు" అని అతని భావన.

ఒకసారి లోకేష్ వాళ్ల నాన్నకు ఆరోగ్యం పాడైందిబీ ఆయన పరిస్థితి చాలా ప్రమాదంలో ఉండింది. ఆయన్ని ఆసుపత్రికి తీసుకు వెళ్ళేందుకు డబ్బులు లేక లోకేష్ చాలా తంటాలు పడ్డాడు. ఆ సమయంలో మిత్రులు ముగ్గురూ అతనికి తమ దగ్గరున్న డబ్బులు ఇచ్చి సాయపడ్డారుబీ వాళ్ల అమ్మానాన్నల్ని అడిగి మరిన్ని డబ్బులు కూడా సమకూర్చారు. కానీ ప్రసన్న మాత్రం "నా దగ్గర ఏమీ లేవురా!" అన్నాడు తన చదువు తాను చదువుకుంటూ. ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు.

ఎలాగైతేనేమి, మొత్తానికి లోకేష్ వాళ్ల నాన్నకు ఆరోగ్యం కుదురుకున్నది. ఆయన మిత్రులందరికీ ధన్యవాదాలు చెప్పటమే కాక, లోకేష్ వాళ్లనుండి తీసుకున్న డబ్బుల్ని అణా పైసల్తో సహా తిరిగి ఇచ్చేసాడు. అయితే ప్రసన్న ప్రవర్తన వల్ల లోకేష్ మనసులో బాగానే గాయమైంది. ఒకరోజు అతను శశితో "శశీ, ఈ ప్రసన్న గాడు మా నాన్నకు ఆరోగ్యం బాగా లేనప్పుడు ఏ మాత్రం డబ్బు సాయం చేయలేదుబీ కనీసం చూడటానికి కూడా రాలేదు కదూ!" అనేసాడు.సరిగ్గా ఆ సమయానికి అటుగా వెళ్తున్న ప్రసన్న ఆ మాటల్ని పట్టుకొని మిగిలిన నలుగురి మీదా యుద్ధం ప్రకటించేసాడు. "మీరంతా ఒక్కటి కదా, అలాగే కానివ్వండి- ఇకపై నాతో మాట్లాడకండి!" అని మొండిగా వాళ్లనుండి విడిపోయాడు.

కాల క్రమంలో వీళ్లంతా చిన్నా చితకా పనుల్లో స్థిరపడ్డారు. అందరికీ ఏవో చిన్నా, పెద్దా కష్టాలు వస్తూనే ఉండేవిబీ మిత్రులు నలుగురూ ఒకరికొకరు సాయాలు చేసుకుంటూ వాటినుండి గట్టెక్కుతూ వచ్చారు.అయితే వాళ్లలో కలవని ప్రసన్న మటుకు తన సమస్యలతో తానే ఒంటరిగా పోరాడాల్సి వచ్చింది. ఒకసారి వాళ్ళ అమ్మకు ఆరోగ్యం బాగా లేక, ఇంట్లో ఉన్న డబ్బంతా హాస్పిటళ్ళకు ఇవ్వాల్సి వచ్చింది. ఎంత చేసినా ఆవిడ ఆరోగ్యం బాగవ్వక, మరిన్ని డబ్బులకోసం ఇల్లు అమ్మేయాల్సి వచ్చింది ప్రసన్నకు. అయినా పాపం, ఆవిడ బ్రతకనే లేదు.

అట్లా అనేక ఆటుపోట్లకు గురయ్యాక గానీ అతనికి తన స్నేహితులు గుర్తుకు రాలేదు. చూస్తే వాళ్ళు నలుగురూ ఇంకా కలిసి కట్టుగానే ఉన్నారుబీ అందరూ కులాసాగా ఉన్నారు! 'కలిసి బ్రతకటంలో బలం ఉంది' అని ప్రసన్నకు అప్పుడు అర్థమైంది. "స్నేహితులు ఉన్నంత కాలం వారి విలువ తెలియలేదుబీ తీరా దూరమయ్యాక అర్థమైంది- వారి విలువ!" అని పశ్చాత్తాప పడ్డాడు.వెంటనే తనంతట తానుగా మిత్రుల దగ్గరికి వెళ్ళి, తన తప్పును ఒప్పుకున్నాడతను- "నన్ను క్షమించండిరా! నేను మీతో చాలా దుర్మార్గంగా ప్రవర్తించాను. దానికి ఫలితం అనుభవించాను" అన్నాడు బాధగా మొహం పెట్టి.


వాళ్ళు అతన్ని ఊరడించి, నవ్వించి- "నలుగురికంటే ఐదుగురం ఇంకా బాగుండేవాళ్లం రా! ఇప్పటికైనా మళ్ళీ ఐదుగురం అయ్యాం! మంచిదే!" అంటూ ప్రసన్నని తమలో కలుపుకున్నారు.





# రామ చిలుకలు

ఒక చెట్టుపై రెండు రామచిలుకలు గూడు కట్టుకుని పిల్లలతో కలిసి సంతోషంగా ఉండేవి. ఒకరోజు అవి ఆహారం కోసం బయటకు వెళ్లినప్పుడు వేటగాడు చెట్టుపైన ఉన్న వాటి పిల్లలను తీసుకెళ్లాలని చూశాడు. అప్పుడు ఒక చిలుక వేటగాడి చేతికి చిక్కినట్టే చిక్కి తప్పించుకుంది. దగ్గరలో ఉన్న ఆశ్రమంలోని చెట్టుపై ఆశ్రయం పొందింది. మరో చిలుక మాత్రం వేటగాడి చేతుల్లో నుంచి తప్పించుకోలేకపోయింది. వేటగాడు ఆ చిలుకను ఇంటికి తీసుకెళ్లి పంజరంలో పెట్టాడు. కొన్నాళ్లకు ఆ రెండు చిలుకలు పెద్దవయ్యాయి. ఒకరోజు ఒక బాటసారి ఆ వేటగాడి ఇంటికొచ్చాడు. వాణ్ణి చూసిన చిలుక "ఓరి మూరు?డా! ఇక్కడ నీకేం పని. ఇంకొద్ది సేపు ఇక్కడ ఉన్నావంటే నీ తల పగలగొడతా!" అని పలికింది. దాంతో బాటసారి భయపడిపోయి అక్కడి నుంచి పరుగు అందుకున్నాడు. చివరకు ఆశ్రమాన్ని చేరి కాసేపు సేదతీరాలని నీడ



కోసం అటూ ఇటూ చూస్తుండగా, అదే చెట్టుపై ఉన్న మరో చిలుక "స్వాగతం మానవా! రండి, మా ఆశ్రమంలో సేద తీరండి"అని పలికింది. ఆ మాటలు విన్న బాటసారి "ఓ చిలుకా! నీవు ఎంత చక్కగా మాట్లాడుతున్నావు. ఇందాకే వేటగాడి ఇంటి దగ్గర ఒక చిలుకను చూశాను. ఆ చిలుక మాటలు చాలా అసహ్యంగా ఉన్నాయి" అన్నాడు. వేటగాడి దగ్గర ఉన్న చిలుక తన సోదరుడే అని గ్రహించింది. వేటగాడి ఇంట్లో ఉండడం వల్ల చిలుక అతడి లాంటి మాటలే నేర్చుకుంది. మరో చిలుక ఆశ్రమంలో ఉండటం వల్ల మంచి మాటలు నేర్చుకుంది. అందుకే మంచి సాంగత్యం వల్ల మంచి అలవాట్లు అబ్బుతాయంటారు.

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లిష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

### ఈ మట్టిలో ఏమున్నాయి...?

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్జైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నింటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడ ం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశం లో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇ ది తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

### ఉపయోగాలు...

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

### మెడపై నల్లగా ఉంటే...?

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

### నల్లమచ్చలు, మచ్చలు

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

### మొటిమలు

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

### జిడ్డు చర్మం గల వారు

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

### పాలిపోయిన చర్మానికి

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్లు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది. అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది. బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమనంగ్గా ఉంటందన.

### సాగిపోయే చర్మానికి

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చర్మం సాగుదల కనిపిస్తోంది.

ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.



### మృత చర్మం తొలగింపునకు

చర్మంలోని మృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

### చర్మం ప్రకాశవంతంగా మారేందుకు

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

### నల్లమచ్చలు

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

### కొత్త చర్మం

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి. పది నిమిషాల తర్వాత టవల్ ను వేడి నీటిలో ముంచి దాంతో ముఖంపై ఉన్న ప్యాక్ ను మెల్లగా తొలగించుకోవాలి. తర్వాత మామూలు నీటితో ముఖాన్ని కడిగేసుకని మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

### మెరిసే జుట్టుకోసం

ముల్తానీ మట్టి శిరోజాల సౌందర్యానికీ మంచిగా ఉపయోపడుతుంది. మూడు చెంచాల ముల్తానీ మట్టిని కోడిగుడ్డు సొనతో కలిపి, దీనికి నిమ్మరసం, ఉసిరి రసం, ఒక స్పూన్ బీరు కలిపి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకుంటే సరిపోతుంది.

### అందమైన పెదాలకు

ముల్తానీమట్టిని పెదాలకు పూతలా వేసుకోవడం వల్ల వాటికి కొత్త అందం వస్తుంది. ముల్తానీ మట్టి రక్తప్రసరణ సరిగా జరిగేందుకు తోడ్పడుతుంది. దీంతో పెదాలు ఎర్రగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వస్త్రాలపై మరకలు తొలగించడంలోనూ ముల్తానీ మట్టి ఉపయోపడుతుంది. కొన్ని రకాల సబ్బుల్లో దీన్ని ఒక పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

# చెమటకు చెదరకుండా...

**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**



క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్‌ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్పీఎఫ్ లేని ఫౌండేషన్‌ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్‌లుగా కనిపిస్తుంది.

ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి.

కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్‌లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది.

పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్‌స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్‌బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్‌తో లిప్‌లైన్ గీసుకుని లిప్‌గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు.

సన్‌స్క్రీన్‌లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్‌స్క్రీన్‌లోషన్ వాడాలి. సన్‌స్క్రీన్ వాడాలనకునేవారు ఫౌండేషన్ క్రీమ్‌తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్‌స్క్రీన్ పట్టించుకుంటే చాలు.



# వ్యాయామం తరువాత... చేయాలిలా!


**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్‌నెస్ నిపుణులు.**

వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్ఫై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.



అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం.

ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.

# చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్‌ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**



కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును దృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.


కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.



సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్‌నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.



## అబద్ధం




బహుశా ఇప్పుడు అబద్ధం అర్థం మార్చేసుకుంది
ఎవరూ తమ పిల్లలకు హరిశ్చంద్ర పేరు పెట్టడంలేదు
ఒకప్పుడు కనీసం కనబడేదైనా నిజమనిపించేది
మాటలు, చేతలు, దృశ్యాలు
అన్నింటినీ అబద్ధం కమ్మేసింది
వాడో వాగ్దానాన్ని గాల్లో విసురుతాడు
అది గాల్లో ఉండగానే వెనక్కి లాక్కొని వాడే మింగుతాడు
వీడో నిర్మాణాన్నీ కళ్ళముందు రూపుగడతాడు
కలలే కదా!
ధ్వంసమవ్వడానికి సమయమవసరం లేదు
మనుషుల మధ్య
బంధాలవ్వాల్సిన మాటలు
బాధ్యతలవ్వాల్సిన మాటలు
నమ్మకాలవ్వాల్సిన మాటలు
పలచబడి తేలిపోతున్నాయి
మాట బయటకు రాకుండానే
అక్షరాలు కత్తెర్లకు బలవుతున్నాయి
పదాలు అర్థాలను వలిచేసుకొని
విపరీతార్థాల నగత్వంతో ఊరేగుతున్నాయి
మాటకు పూసిన పైపూత
క్షణాల్లో కరిగిపోయినా
నిజం చెప్పులేసుకోవడం
ఓ జీవితకాలం ఆలస్యమవుతోంది
ముక్కలు ముక్కలుగా అతుకులేసుకున్న దృశ్యాలు
నిజాలమీద నిప్పులు పోసి
చలికాసుకుంటున్నాయి
మేకప్పుల కప్పులతో మూసుకుపోయిన శరీరాలు
ఎవరికీ తమ లోపలి దేహాల్ని చూపడంలేదు
నిజం నీడల్లో సేదదీరాల్సిన నువ్వు
అబద్ధపు గాడ్పులే వాసంత సమీరాలనుకోవడమే
అతి పెద్ద విషాదం
ఎవరినైనా నమ్మించడం పెద్ద విషయమేమీ కాదు
కొనసాగించడమే అత్యంత క్లిష్టతరం
ఒక్కసారి నమ్మకం కోల్పోయాక
కట్టుకున్న అబద్ధపు మేడలన్నీ కుప్పకులాల్సిందే !

## గాలి వాన



ఎన్నో కన్నీళ్లు, ఎంతో శ్రమ
ఎరువుగా వేసి పెంచుకున్న కుసుమం
ఒక్క లీకు పురుగుతో
పూయకుండానే నేల రాలింది
పరిమళం మట్టిపొరల్లో బొందపెట్టబడింది
చుట్టూ చెదపురుగులే చేరిపోయి
వ్యవస్థ కాండాన్ని కసిదీరా పీల్చేస్తుంటే
కలలు గిడసబారక ఏం జేస్తాయి?
ప్రతిదీ డబ్బుతోనే కొనగలమనే
అహంకారం వాడిదైతే
ప్రతిదీ అమ్మకానికే పెట్టగలం
అన్న అమాయకత్వం
ఆత్మాభిమానంలేని గొర్రెలదైతే
గెలుపులన్నీ ప్రాణపసలేని
తోలు తిత్తులుగాను
పరీక్షలన్నీ జీవితాల్ని తలకిందులు చేసే
చిత్తు కాగితాల్లానూ మిగిలిపోతాయి
మనుషులెప్పుడో మాయమైపోయి
నోట్ల కట్టల కిందపడి
మరణిస్తున్న నీతి సూత్రాలు
దారప్పోగుల్లా తెగిపోతున్న భవిష్యత్తు కలలు
కొనీ కొనీ వాడు కొండంత
పెరిగిపోతూనే వుంటాడు
అమ్ముకునీ అమ్ముకునీ
నీ ఒంట్లో అవయవాలు కూడా
మిగలని బేరానికి బలై
నువ్వే భూస్థాపితమైపోతావు
ప్రతిదీ అమ్మకపు సరుకైనచోట
జీవితాశల పున్నాగ పూలూ
లీకుల ఈదురుగాలికి
నేలరాలిపోతుంటాయి
ప్రతిదీ కొనగలమనే
ధీమా పరుచుకున్నచోట
మన వ్యక్తిత్వాలతో పాటు
మన ఒంట్లోని అవయవాలు కూడా
అంగడి సరుకులై
మన బతుకులే నిత్యం
ఓడిపోతూ వుంటాయి
అయినా, ఆఖరి ఆశల పూలనూ
నిలువరించగలిగే
ఇంకా కొన్ని పిడికిళ్లు
గాలిలోకి లేచే వున్నాయి
వందగొడ్లను తిన్న రాబందు కూడా
క్షణాల్లో రాలిపోయే గాలివానొకటి
రూపుకడుతూనే వుంది

# ప్రపంచ రంగస్థలం









%నాటకం సార్వజనీనం, సర్వకాలీనం. ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళల్లో నాటక కళ ఒకటి. ఒక దేశం ప్రేరణా, ప్రమేయం లేకుండా ఈ నాటక కళ వివిధ దేశాల్లో విడివిడిగా ఎదిగింది. దాదాపుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, మనదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ నాటకం రూపం మారుతుందేగానీ అంతర్లీనంగా దాని మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుంది. అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగా విలసిల్లుతుంది. ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణా రూపం మార్చుకుంటా విశ్వజనీనమైంది. దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టింది. ఈ వేడుకలలో భాగంగా అన్ని దేశాల్లో జరుగుతున్న నాటకాలు, ప్రదర్శనలు ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలనలు జరుపుకుంటారు. సీనియర్ రచయితలు నటులకు, నటీమణులకు సత్కారాలు చేస్తారు.

క్రీ.పూ. ఆరో శతాబ్దానికి ముందే ఈజిప్టులో ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవని తెలుస్తుంది. క్రీ.పూ.900-800లో రాసిన గ్రీకు నాటకాలలో హౌమర్ రాసిన ఇలియడ్, ఒడెస్సీ గ్రీకుల మహా గ్రంథాలు, కావ్యాలు ఆధారంగా తీసుకున్నవే అంటారు. గ్రీకు నాటకం పుట్టిందీ, వికసించిందీ ఏథెన్స్‌లోనే. ఇక ఈజిప్టులోని ఆసియా మైనర్‌లో పేషన్ నాటకాలు వుండేవి. వాటిని అబిడోఇస్ పేషన్ ప్లేస్ అని అన్నారు. ఈజిప్టు ప్రజల ఆరాధ్యుడిగా, జనన మరణాలకు అధిపతిగా ఒరిసిస్‌ను భావించేవారు. పేషన్ నాటకాలు ఈ ఒరిసిస్ గౌరవార్థం జరిగే ఉత్సవాలలో ప్రదర్శించేవారు.

**గ్రీకులే ఆద్యులు..**

క్రమంగా గ్రీకులు దేవుళ్ళకు, దేవతలకు మానవరూపం కల్పించుకొనేవారు. వారి చుట్టూ ఎన్నోకథలల్లి అనేకపేర్లతో వారు ఉత్సవాలను, క్రతువులను నిర్వహిస్తుండేవారు. ఆయా క్రతువుల్లో మేక చర్మాన్ని ధరించి, చిందులు వేస్తూ స్తుతి గీతాలను గానం చేస్తూ కథలను వినిపించే వారు. ప్రత్యేకత ఏమంటే..

**అవన్నీ విషాదాంత కథలే..**

నాటక విమర్శకుడు శ్రీనివాస చక్రవర్తి వీటిని భజన బృందాలు అనీ, వారిని కోరస్ అని పిలిచేవారని అన్నారు. ఈ బృందం గానం చేసే గీతాలను డిథిరాంట్స్ అనేవారు. ఈ బృంద నాయకుడు కొరిఫెకస్. ఇతడు మన నాటకాలలో సూత్రధారుడు వంటివాడు. క్రమేణా ఎస్కిలస్, సోఫోక్లిస్, యూరిపిడిస్ అనే ముగ్గురు గ్రీకు విషాదాంత నాటక రచయితలుగా పేరొందారు. ఎస్కిలస్ ఎనభై నాటకాలు రాసినా ప్రస్తుతం ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయట. సోఫోక్లిస్ వందకు పైగా నాటకాలు రాశాడన్నారు. కానీ ఈయనవి కూడా ఏడు మాత్రమే లభ్యమవుతున్నాయి. నాటక పోటీల్లో సోఫోక్లిస్ ఎస్కిలస్‌ను ఓడించాడు. ఈ పోటీల్లో 18 సార్లు గెలుపొందాడు. సోఫోక్లిస్ వారసుడిగా యురిపిడస్‌ను చెప్తారు. అయినా ప్రవృత్తిరీత్యా సోఫోక్లిస్‌కి పూర్తిగా విరుద్ధ స్వభావం కలవాడు. యురిపిడస్ 92 నాటకాలు రచించగా నాటకపోటీల్లో ఐదుసార్లు బహుమతులు గెలుచుకున్నాడు. ఈ రకంగా గ్రీకులో పుట్టిన నాటకం అన్ని దేశాలలోనూ వ్యాపించి, శాఖోపశాఖలుగా విస్తరిల్లి మానవ జీవితాలలో ఒక భాగంగా రూపు దిద్దుకుంది.

**రోమన్‌లో వినోద క్రీడగా..**

రోమ్ గ్రీసు దేశాన్ని జయించి, పరిపాలన హస్తగతం చేసుకోవటంతో గ్రీకు సంస్కృతి తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గ్రీకు నాటకాల రచనా శైలిని అనుకరిస్తూ రోమన్ పురాణాలు, చారిత్రక ఘట్టాలను ఇతివృత్తంగా స్వీకరించి, నాటక రచనలు చేశారు. రోమన్ రిపబ్లిక్ అవతరించిన తర్వాత ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినోద క్రీడలలో నాటక ప్రదర్శన కూడా ఒకటి. అప్పట్లో రోమన్‌ల భాష లాటిన్. ఆయా నాటకాలు లాటిన్ భాషలోనే రాసేవారు. రోమన్ నాటక రచయితల్లో లివియస్ ఆంధ్రోనికస్ పితామహుని లాంటివాడు. ఈయన అనేక గ్రీకు నాటకాలను లాటిన్‌లోకి అనువదించాడు. తరువాత మార్కస్ పాక్యులియస్, సేవియస్, ప్లాటస్, చెప్పుకోదగిన వారు. ప్లాటస్ సుమారు 130 నాటకాలు రాసినట్లు తెలుస్తోంది. వీరిలో (రోమన్ నాటక రచయితల్లో) సెనెకాను చివరి వాడిగా చెప్పుకోవచ్చు. ఈయన నీరో చక్రవర్తికి గురువు. నీరో ఆజ్ఞ శిరసావహించి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతటితో రోమన్‌నాటక రంగం అంతరించింది.

**ఫ్రెంచిలో.. విషాద నాటకాలు..**

లాటిన్ భాష నుంచి ఫ్రెంచ్ భాష ఆవిర్భవించింది. ఫ్రాన్స్ దేశంలోనూ నాటక కళ బాగా అభివృద్ధి చెందింది. ఫ్రెంచ్ నాటక రచయితల్లో పియరీ కార్నియవ్, జీన్‌రేసిన్, మోలియర్, వాల్టేర్, రూసో, ఎమిలీజోలా, మేటర్‌విరు, శామ్యూల్ బెకెట్, యూజినీ ఇయనెస్కో, జీన్‌పాల్ సాత్రే, ఆల్బర్ట్‌కామూ వంటి ప్రఖ్యాత రచయితలు ఫ్రెంచ్ నాటకరంగాన్ని సుసంపన్నం చేశారు. జీన్‌రేసిన్ ఫ్రెంచి నాటకాలు గ్రీకు, రోమన్ విషాద నాటకాలకు ధీటైనవని నిరూపించి, అనంతర రచయితలకు మార్గదర్శకుడ య్యారు. ఈయన రాసిన విషాదాంత నాటకాల్లో ఆంద్రోమాన్, బెరినైన్, ఫెడ్రా ప్రసిద్ధమైన నాటకాలు. ఈయన రాసిన ఫెడ్రా అనే నాటకం మన చిత్రాంగి, సారంగధరుల నాటకాన్ని పోలిన టువంటిది. గ్రీకు నాటకం హిప్పోలిటస్ అనే నాటకం ఈ నాటకానికి ఆధారం. మన ఆంధ్రనాటక పితామహుడు ధర్మవరం రామకృష్ణామాచార్యులు రాసిన విషాద సారంగధరం ఈసమయంలో గుర్తుకురాక తప్పదు. సవితి కొడుకును ప్రేమించిన ఫెడ్రా అనే యువతి కథ ఇది. మొలియర్ ప్రపంచ ప్రసిద్ధ హాస్య నాటకకర్తగా పేరు గడించాడు. ఎమిలీజోలా 'నేచురలిజం'ను అనుసరించి, నాటకాలు రాశారు. తరువాత కాలక్రమంలో జర్మన్, అమెరికా, బ్రిటన్, చైనా, జపాన్, రష్యా దేశాలతో పాటు పోలెండ్, ఐర్లాండ్, దేశాల్లో నాటక రంగం పురోభివృద్ధి చెందింది.

**జర్మనీలో జాతీయ నాటకశాల..**

జర్మనీలో 17వ శతాబ్ది ఉత్తరార్ధం వరకు సాంస్కృతిక కార్యకలాపాలకు వేదిక ఏర్పడలేదు. అయినా గ్రీకు, రోమన్ సాంప్రదాయాల పద్ధతిలో నాటకాలు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జర్మనీ దేశపు ప్రసిద్ధ నాటక రచయితల్లో గొట్టోల్డ్ ఎఫ్రయిమ్ లెస్సింగ్ ప్రథముడిగా చెప్పుకోవచ్చు. ఈయన తర్వాత క్రిస్టోఫ్ మార్టిన్ వీలాండ్ చక్కటి భాషలో షేక్స్‌పియర్ రాసిన 22 నాటకాలను జర్మనీలోకి అనువదించాడు. జర్మనీలో 1755లో గోతాలో మొదటి జాతీయ నాటకశాల నిర్మించబడింది. తరువాత అన్ని ముఖ్య పట్టణాల్లో నాటకశాలలు వెలిశాయి. జర్మనీలో గెటే షిల్లర్, ఇఫ్‌లాండ్ మొదలైనవారు జర్మనీ నాటక రంగానికి ఇతోధిక సేవ చేశారు. గెటే నాటకాల్లో ప్రసిద్ధమైనది 'డాక్టర్ ఫాస్ట్'. సృష్టి రహస్యాన్ని ఛేదించడానికి తన ఆత్మను సాటన్‌కు అప్పగించడమే ఈ నాటకంలోని ప్రధానాంశం. నవ సమాజాన్ని దృష్టిలో వుంచుకొని 1907లో స్థాపించిన మ్యూనిచ్ ఆర్ట్ థియేటర్‌లో రంగస్థల నిర్మాణాల్లో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. రీన్‌హార్ట్ జర్మనీలో మరొక ప్రసిద్ధ నటుడు. నాటక ప్రదర్శనలో అన్ని శాఖల మీద పట్టు వుండాలన్నది రీన్‌హార్ట్ విశ్వాసం.

**అమెరికాలో.. ఆర్థర్ మిల్లర్‌తోనే ప్రఖ్యాతి..**

అమెరికాకు స్వాతంత్ర్యం లభించిన తరువాతనే నాటక రంగంలో ఆశారేఖలు ప్రసరించాయి. అమెరికా నాటక రంగానికి ప్రఖ్యాతి తెచ్చిన వారిలో ఆర్థర్‌మిల్లర్, సమకాలిక సమస్యలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన రచయిత. 'ది డెత్ ఆఫ్ ఎ సేల్స్‌మెన్' ఈయనకు సుస్థిర స్థానం సంపాదించి పెట్టింది. కొత్త ఒరవడిని సృష్టించినవారిలో ఎల్మర్‌రైస్, నీల్‌సైమన్ ప్రముఖులు. రైస్ రాసిన 'ఆన్‌ట్రయిల్', సైమన్ మధ్యతరగతి మనస్తత్వాన్ని చిత్రీకరించిన 'ఆడ్‌కపుల్, చాప్టర్‌టు' ఆయనకు పేరు తెచ్చాయి.

**బ్రిటన్‌లో.. షేక్స్‌పియర్ నాటకాలు**

బ్రిటన్‌లో నాటక రంగానికి సేవ చేసినవారిలో ప్రథముడు షేక్స్‌పియర్. ఆయన సృష్టించిన పాత్రలు నేటికీ జనసామాన్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయి. ఆయన సమకాలీకులు బెన్ జాన్సన్, ఫ్లెచర్. వీరు కూడా నాటక రంగానికి ఎనలేని సేవ చేశారు. బెన్‌జాన్సన్ రాసిన 'వాల్‌పోన్, ది ఆల్ కెమిస్ట్' మొదలైన నాటకాల్లో సుప్రసిద్ధులు. ఈయనను ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించి, ఉపకారవేతనం ఇచ్చింది. సోమర్ సెట్ మామ్ కూడా 19వ శతాబ్దం చివరలో నాటక రచనకు పూనుకున్నాడు. 'లేడీ ఫ్రెడరిక్, మిసెస్‌డాట్' వంటి ఆహ్లాదకర నాటకాలు రచించాడు. 1908లో మామ్ రాసిన నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు. 'ది ఎక్స్‌ప్లోరర్, ది సర్కిల్, ది కాన్‌స్టాంట్ వైఫ్' మొదలైన మామ్ నాటకాలు ఒకేసారి వెస్టెండ్ నాటక మందిరాల్లో ప్రదర్శించారు. ఆంగ్ల నాటక రంగంలో ప్రయోగాత్మక నాటకాలు రాసిన వారిలో హెరాల్డ్‌ప్రింటర్ ప్రముఖులు. ఈయన సుమారు 15 నాటకాలు రచించారు. ప్రింటర్ నాటకాలు అబ్బర్డ్ శైలికి చెందినవి. 'ది హౌమ్ కమింగ్, సైలెన్స్, బిట్రేయిల్' మొదలైనవి ముఖ్యమైనవి. ప్రింటర్‌కు 2005లో నోబెల్ బహుమతి లభించింది.

**చైనీస్ లిటిల్ థియేటర్ ఉద్యమం..**

చైనాలో 1280 నుంచి నాటక రంగం అభివృద్ధి చెందింది. ఈనాటికీ చైనాలో 14వ శతాబ్దపు సాంప్రదాయ పద్ధతుల్లోనే నాటకాల్ని ప్రదర్శిస్తున్నారు. అలానే నడుస్తున్నాయి కూడా. 19వ శతాబ్దం రెండో భాగంలో 'పెకింగ్ ఒపెరా' అనే నూతన సంగీత బాణీలో నాటక ప్రదర్శనలు ఆరంభమయ్యాయి. అది ఇప్పటికీ ప్రజాదరణ పొందుతోంది. లిటిల్ థియేటర్ ఉద్యమం 1981 తర్వాత చైనాలో ప్రారంభమైంది. ఇది మన వీధి నాటకాల వంటిది. చైనాలో జింగ్ జియాంగ్, శామ్యూల్ బెకెట్, బెర్టోల్ట్ బ్రెక్ట్ మొదలైనవారు ప్రముఖులు. జియాంగ్ రచనల్లో బెకెట్, బ్రెక్ట్ రచనా పోకడలు కనిపిస్తాయి. అధికార పార్టీ ఈయన రచనలను నిషేధించింది. జియాంగ్ రాసిన 'ది అదర్ షోర్' నాటకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2000లో నోబెల్ బహుమతికి ఎంపిక చేసినా ఆయన నిరాకరించారు.

**జపాన్‌లో మూడురకాల ప్రదర్శనలు..**

జపాన్‌లో జిగాకు, బుగాకు, సరుగాకు అనే మూడు రకాల కళా ప్రదర్శనలు చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. ఇప్పుడు బుగాకు పద్ధతి ప్రదర్శనా రూపమే 'ణో' (ఎన్.ఓ.హెచ్) నాటక ప్రక్రియకు ఆధారం. ఇప్పుడు 'ణో' నాటకాలే ప్రదర్శిస్తున్నారు. 20వ శతాబ్దంలో జపాన్ రంగస్థలంలోకి పాశ్చాత్య నాటకాలు ప్రవేశించాయి. జపాన్‌లోని ఫ్రీ థియేటర్ సొసైటీ షేక్స్‌పియర్, ఇబ్బన్, బెర్నార్డ్ షా మొదలైనవారి నాటకాలను అనువదించి ప్రదర్శిస్తోంది.

**అంతిమంగా స్పృశించేది నాటకమే..**

'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పృశించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ.. ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తరువాత మాత్రమే నాటకాన్ని రచించాలన్నాడు. అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని ఆయన భావన. ప్రపంచ సాహిత్యంలో "మాళవికాగ్నిమిత్రం", "అభిజ్ఞాన శాకుంతలం" వంటి నాటకాల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయిన కాళిదాసు అభిప్రాయం నూటికి నూరుపాళ్ళూ నిజమని ఆధునిక రచయితలు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారు. నాటకానికి అంత శక్తి ఉంది. కాబట్టే, "నాటకం రసాత్మకం కావ్యం" అన్నాడు.

నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను 'చిందు భాగవతము, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట' అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసుకొవచ్చు.

**తెలుగు రాష్ట్రాల్లో..**

ప్రముఖ హాస్య రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం 1889లో నాటక రచన ఆరంభం చేశారు. వీరి నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది. 1891లో "నాగానంద" ఆంధ్రీకరణతో తెలుగు నాటకరంగంలో అడుగుపెట్టిన వేదం వెంకటరాయశాస్త్రి రచించిన "ప్రతాపరుద్రీయం" బహుళ ఖ్యాతి పొందింది. కల్పనా శక్తి రచయితకు సాహిత్య రంగంలో ఎంతటి ఉన్నత స్థానాన్ని అందిస్తుందో ఈ నాటకమే ఉదాహరణ. ఈ నాటకంలో వీరి కల్పిత పాత్రైన యుగంధర మంత్రి చారిత్రక పురుషుడుగా ఆంధ్ర సారస్వతంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. అట్లే పేరిగాడు, విద్యానాథుడు, చెకుము కు శాస్త్రి, ఎల్లి మొదలగు పాత్రలు వీరి రచనా చమత్కారం వలన చిరస్మర ణీయమైన పాత్రలుగా రూపొందారు. సుమారు 138 సంవత్సరాల చరిత్ర కలిగిన సురభి కళాకారులు నేటికీ ఎక్కడ నాటకం ఉందంటే అక్కడికి పెట్టేబేడా సర్దుకుని పొట్ట చేతబట్టుకుని వెళ్లి నాటకం ఆడుతున్నారు. ఎక్కడో ఒక మూలనైనా రంగస్థల కళలను ఆదరించే మారాజులు లేకపోతారా అని వారి ధీమా.

**వ్యవహారిక భాషలో సంచలనం..**

1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892, ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది.

"ప్రతాపరుద్రీయం", "కన్యాశుల్కం" రెండు రాత్రుల రూపకాలు కాగా 1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీనివాసరావుగారు. వీరు అధికంగా చారిత్రక నాటకాలు రచించడంచేత "చారిత్రక నాటక పితామహుడు"గా పేరొందారు. అదేవిధంగా పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం "నర్మదా పురుకుత్సీయము" 1900లో ప్రకటితమైంది.

ముప్పైకి పైగా స్వతంత్ర నాటకాలు రచించిన వీరికి షేక్స్పియర్ ఆదర్శం. వీరి వచన రచన వ్యావహారికానికి దగ్గరగా ఉండే సరళ గ్రాంధికం. వీరి రచనలలో లోకోక్తులు, పలుకుబడులు అధికం. వీరి నాటకాలలో "రాధాకృష్ణ", "పాదుకాపట్టాభిషేకం", "కంఠాభరణము" ప్రసిద్ధమైనవి. "కంఠాభరణము" తెలుగులో పరిపూర్ణమైన స్వతంత్ర స్వతంత్ర ప్రహసనము. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలకూ వ్యాపించాయి.

**పెన్షన్ ఇచ్చి గౌరవించాలి..**

సినిమాకి ముందు నాటకాలకు విపరీతమైన ఆదరణ ఉండేది. విలియం షేక్స్పియర్ వంటి ఆంగ్ల కవులు విషాదానికి, హాస్యం జోడించి రచనలు చేశారు. ప్రస్తుతం నాటకాలు ఒకవైపు ప్రేక్షకుల ఆదరణ లేక, మరోవైపు ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేక ఉనికిని కోల్పోతున్నాయి. కళాకారులు కూడా ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు నాటకాలను ప్రోత్సహించాలి. కళాకారులకు తగిన గౌరవం ఇవ్వాలి. వారికి అధిక మొత్తంలో పెన్షన్ ఇవ్వాలి.